
# ఉన్నతమైన దాని నుండి ఎండోమెంటును పొందుట

దేవాలయపు సిద్ధపాటు సమావేశపు



బోధకుల చేతి పుస్తకము

# ఉన్నతమైన దాని నుండి ఎండోమెంటును పొందుట

దేవాలయపు సిద్ధపాటు సమావేశపు

బోధకుల చేతి పుస్తకము

ఉన్నతమైన దాని నుండి ఎండోమెంటును పొందుట

దేవాలయపు సిద్ధపాటు సమావేశపు

బోధకుల చేతి పుస్తకము

యేసుక్రీస్తు యొక్క కడవరి-దిన పరిశుద్ధుల సంఘము చే ముద్రించబడెను

సాల్ట్ లేక్ సిటీ, యూటా

(c) 1995, 2003 by Intellectual Reserve, Inc.
అన్ని హక్కులు కలిగి యున్నది.
రెండవ సంచిక 2003 భారత దేశములో ముద్రించబడినది.

ఆంగ్ల ఆమోదము: 3/03 అనువాద ఆమోదము: 3/03
*Endowed From On High: Temple Preparation Seminar* యొక్క అనువాదము Telugu

# విషయసూచికలు


పరిచయము iv

1. రక్షణ యొక్క గొప్ప ప్రణాళికను గూర్చి దేవాలయము బోధించును 1

2. దేవాలయము నందు ప్రవేశించుటకు మనము తప్పక యోగ్యత కలిగియుండవలెను 6

3. దేవాలయపు కార్యము మన జీవితములలో గొప్ప ఆశీర్వాదములను తెచ్చును 12

4. దేవాలయపు విధులు మరియు నిబంధనలను పొందుట 16

5. చిహ్నముల ద్వారా ప్రభువు నుండి నేర్చుకొనుట 20

6. పరిశుద్ధ దేవాలయము నందు ప్రవేశించుటకు సిద్ధపడుట 25

7.దేవాలయమునకు హాజరగుట యొక్క ఆశీర్వాదములను ఆనందించుటను కొనసాగించుట 29

# పరిచయము

## ఉద్దేశము

దేవాలయపు సిఫారసులు పొందుటకు మరియు దేవాలయమునకు హాజరగుటకు సిద్ధపడుటకై యేసుక్రీస్తు యొక్క కడవరి-దిన పరిశుద్ధుల సంఘము యొక్క సభ్యులకు సహాయము చేయుటకు ఈ ఉపదేశము యొక్క క్రమము రూపొందించబడెను. దేవాలయమునకు ఇంతకు ముందు హాజరయిన సభ్యులు కూడా దేవాలయమును గురించి ఇంకా ఎక్కువగా నేర్చుకొనుటకు తరగతికి హాజరు కావచ్చు.

## పాల్గొనువారు

ఈ క్రమము నందు పాల్గొనువారు దేవాలయమునకు వెళ్ళుటకు ఆశించవలెను మరియు దేవాలయపు సిఫారసు కొరకు యోగ్యతను కలిగియుండవలెను. వారు ఇంకను సిఫారసును పొందని యెడల, దేవాలయపు సిఫారసును పొందుటకు వారు సిద్ధపడుచుండవలెను.

పాల్గొనువారు, సువార్త నియమములు చేతి పుస్తకము గురించి చర్చించే సబ్బాతు బడి తరగతికి ఇంకను హాజరు కాని యెడల, దేవాలయపు సిద్ధపాటు సమావేశమునకు హాజరగుటకు ముందు వారు ఆ విధముగా చేయవలెనని సిఫారసు చేయబడెను, కాని అది అవసరము లేదు. ఈ క్రమమునకు హాజరగుటకు ముందు, ప్రాథమిక సువార్త సిద్ధాంతములు మరియు నియమముల యొక్క మంచి గ్రహింపును మరియు పవిత్రత యొక్క చట్టము, సబ్బాతు దినమును పరిశుద్ధముగా ఆచరించుట, బుద్ధి వాక్యము మరియు దశమభాగ చట్టము వంటిదేవుని యొక్క ఆజ్ఞలకు లోబడియుండుటకు వారు సంసిద్ధతను కలిగియుండవలెను. దేవాలయపు విధులలో పాల్గొనుటకు, యోగ్యత మరియు స్వనీతియుక్తత కొరకు తీవ్రముగా ప్రయత్నించుట అవసరము.

బిషప్పు లేక శాఖాధ్యక్షుని మార్గదర్శకత్వము నందు, కుటుంబములను బలపరచుటకు మరియు మెల్కీసెదకు యాజకత్వమును పొందుటకు సిద్ధపడుటకై పురుషులకు సహాయపడుటకు వారు చేసే ప్రయత్నములలో భాగముగా ఈ క్రమమును ఉపయోగించుటకు మార్గములను వార్డు లేక శాఖ సభ చర్చించవచ్చును.

పాల్గొను ప్రతి ఒక్కరు తరగతికి హాజరగుటకు, బిషప్పు లేక శాఖాధ్యక్షుడు లేక వార్డు లేక శాఖ లోని మరొక మెల్కీసెదకు యాజకత్వపు నాయకుని నుండి వ్యక్తిగత ఆహ్వానమును పొందవలెను.

## సమయము మరియు స్థలము

ఈ క్రమము కొరకు తరగతుల పరిమాణములో మార్పులుండవచ్చును, కాని అవి సాధారణముగా వార్డు లేక శాఖ లోని చిన్న సమూహములకు బోధించబడును. తరగతులు సమావేశ స్థలము వద్ద లేక ఒక గృహములో బోధించబడును. స్థలము, సమయము మరియు తరచుగా జరిగే బోధన, పాల్గొనువారికి మరియు బోధకునికి అనుకూలముగా ఉండవలెను.

మూలవస్తువు ఏడు పాఠములుగా విభజించబడెను. అయినప్పటికినీ, ప్రతి పాఠము కొరకు తరగతిసభ్యులకు తగినంత సమయమును బోధకులు వెచ్చించవలెను. ఇందువలన ప్రతి పాఠము కొరకు ఒక నియమిత కాలము కంటే ఎక్కువ సమయము అవసరము కావచ్చు.

### తరగతి మూలవస్తువులు

తరగతి లోని ప్రతి సభ్యుడు లేఖనముల యొక్క ఒక ప్రతిని కలిగియుండవలెను. ఈ క్రమమునందు విద్యార్థులకు అదనపు పఠనము కొరకైన, *పరిశుద్ధ దేవాలయము నందు ప్రవేశించుటకు సిద్ధపడుట* (36793) అను చిన్న పుస్తకము యొక్క ఒక ప్రతిని కూడా ప్రతి ఒక్కరు కలిగియుండవలెను. పాఠములు జరిగేటప్పుడు తరచుగా ఇది సూచించబడును మరియు ఈ క్రమము సమర్పించబడినప్పుడు వారములో దీనిని చదువుటకు తరగతి సభ్యులు అడుగబడవలెను.

### బోధకులు

వ్యక్తులు లేక వివాహిత జంటలు ఈ క్రమమును బోధించుటకు పిలువబడవచ్చు. బోధకులు సువార్త యొక్క బలమైన సాక్ష్యములను కలిగియుండవలెను మరియు ఆత్మ యొక్క ప్రేరేపణలకు మెలకువగా ఉండవలెను. వారు ప్రస్తుతపు దేవాలయపు సిఫారసులను కలిగి, ఎండోమెంటును పొందిన సభ్యులైయుండి మరియు దేవాలయము నందు జరుగు వాటి యొక్క పరిశుద్ధత మరియు ప్రాముఖ్యతను గ్రహించు వారైయుండవలెను.

సాధ్యమైనప్పుడు, పాల్గొనువారు తమ దేవాలయపు విధులను పొందుచున్నప్పుడు, బోధకులు పాల్గొనువారి వెంట దేవాలయమునకు వెళ్ళవలెను.

### బోధకుని కొరకు సూచనలు

సంఘ సభ్యులు దేవాలయము నందు ప్రవేశించుటకు ముందు, వారు ఆత్మీయముగా సిద్ధపడి ఉండవలెను. ఈ సిద్ధపాటులో భాగముగా, రక్షణ యొక్క ప్రణాళిక మరియు దేవాలయపు కార్యమునకు సంబంధించిన సిద్ధాంతములను గూర్చి తగినంత గ్రహింపును వారు కలిగియుండవలెను. మొదటిసారి దేవాలయమునకు వెళ్ళుటకు నడిపించుచూ, ఈ సిద్ధపాటులో ఇతరులకు సహాయపడగల విశేషాధికారమును మీరు కలిగియున్నారు. పాల్గొనువారి కొరకు ఉత్తమమైన మార్గములో మీరు పాఠ్యపు మూలవస్తువును సమర్పించగలుగునట్లు, ఆత్మ యొక్క ప్రేరేపణల పట్ల మెలకువగా ఉండుము. ప్రభువు యొక్క సలహాను జ్ఞాపకముంచుకొనుము: " విశ్వాసము యొక్క ప్రార్థన ద్వారా ఆత్మ మీకు ఇవ్వబడును; మరియు మీరు ఆత్మను పొందని యెడల మీరు బోధించరాదు " (సి మరియు ని 42:14).

మొదటి పాఠమునకు ముందు ఈ పుస్తకమును మొదటి నుండి చివరి వరకు చదువుము, అందువలన మూలవస్తువు ఏ విధముగా ఉపయోగపడునో మీరు గ్రహించెదరు. సూచనలను మీరు గ్రహించి మరియు వాటిని చక్కగా సమర్పించగలుగునట్లు ప్రతి పాఠము కొరకు ముందుగానే బాగుగా సిద్ధపడుము. మీరు పాఠములను బోధించుచుండగా, పాఠమును కొనసాగించుటకు ముందు పాల్గొనువారు సూచనలను పూర్తిగా గ్రహించునట్లు చూడుము. పాఠములను బోధించుచున్నప్పుడు తొందర పడవద్దు. సహనముతో నుండుము మరియు సందేశములను గూర్చి ఆలోచించుటకు మరియు వాటికి స్పందించుటకు పాల్గొనువారిని అనుమతించుము.

ప్రతి పాఠమునకు ముందు మరియు పాఠములు జరుగుచున్నప్పుడు ఏ సమయమందైనను, ప్రశ్నలు అడుగుటకు మరియు సూచనలను చర్చించుటకు తరగతి సభ్యులకు అవకాశములను కల్పించుము. వారు నేర్చుకొనిన నియమములను వారి జీవితములలో అన్వయించుకొనుటకు వారికి సహాయపడుము. లేఖనములను, కడవరి దిన ప్రవక్తల యొక్క బోధనలను మరియు ప్రభువు యొక్క ఆత్మ యొక్క నడిపింపును ఉపయోగించుట ద్వారా ప్రశ్నలకు సమాధానమిమ్ము.

ఈ క్రమమందంతటిలో, దేవాలయపు విధుల యొక్క పరిశుద్ధ స్వభావమును జ్ఞాపకముంచుకొనుము. క్రింది వ్యాఖ్యానములో వివరించినట్లు, దేవాలయపు కార్యము యొక్క కొన్ని దశలను దేవాలయము వెలుపల చర్చించరాదు:

"దేవాలయపు విధులను మనము దేవాలయముల వెలుపల చర్చించము. ఇతరులు వాటి గురించి ఎన్నడూ నేర్చుకొనరు అని నిశ్చయపరచుటకు నిర్బంధించబడిన కొద్దిమంది అదృష్టవంతులకు మాత్రమే ఈ దేవాలయపు కార్యముల యొక్క జ్ఞానము పరిమితము అనునది ఎన్నడూ దేవుని యొక్క ఉద్దేశ్యము కాదు. వాస్తవానికి ఇది పూర్తిగా విరుద్ధము. దేవాలయపు అనుభవము కొరకు సిద్ధపడమని మరియు అర్హత కలిగియుండమని ప్రతి ఒక్క ఆత్మను గొప్ప ప్రయాసముతో మేము ప్రేరేపించుచున్నాము...

" దేవాలయము యొక్క విధులు మరియు కార్యములు స్పష్టమైనవి. అవి సుందరమైనవి. అవి పరిశుద్ధమైనవి. వాటిని పొందుటకు సిద్ధపడని వారికి అవి ఇవ్వబడకుండునట్లు అవి రహస్యముగా ఉంచబడును" (పరిశుద్ధ దేవాలయము నందు ప్రవేశించుటకు సిద్ధపడుట, 2).

దేవాలయమును గూర్చి మీ స్వంత సాక్ష్యమును బలపరచుకొనుటకు పాటుపడుము మరియు మీరు బోధించు నియమముల యొక్క వాస్తవికతను గురించి తరచుగా మీ తరగతికి సాక్ష్యమిమ్ము. తగినట్లైతే వారి సాక్ష్యములను చెప్పుటకు తరగతి సభ్యులకు కూడా అవకాశములను కల్పించుము.

దేవాలయపు కార్యము యొక్క ఆవశ్యకమైన ప్రాముఖ్యతను ఎల్లప్పుడూ జ్ఞాపకముంచుకొనుము. ఎల్డర్ బాయిడ్ కె. పాకర్ చెప్పెను: "ఆయన సన్నిధిలోనికి ప్రవేశము కొరకు విధులు మరియు నిబంధనలు మన యోగ్యతా పత్రములగును. వాటిని యోగ్యతాపూర్వకముగా అందుకొనుట జీవితకాలపు అన్వేషణ; వాటిని పొందిన తరువాత వాటిని పాటించుట మర్త్యత్వము యొక్క సవాలు" (Conference Report నందు, ఏప్రిల్ 1987, 27; లేక Ensign, మే 1987, 24).

1

# రక్షణ యొక్క గొప్ప ప్రణాళికను గూర్చి దేవాలయము బోధించును

*"అద్వితీయ సత్యదేవుడవైన నిన్నును, నీవు పంపిన యేసుక్రీస్తును ఎరుగుటయే నిత్యజీవము" (యోహాను 17:3).*

## ఉద్దేశము

దేవాలయము నందు రక్షణ యొక్క ప్రణాళిక బోధించబడునని తరగతి సభ్యులు గ్రహించుటకు సహాయపడుట.

## సిద్ధపాటు

1. తరగతి ప్రారంభమగుటకు ముందు, రక్షణ యొక్క ప్రణాళికను చూపుచున్న, అసంపూర్తిగా నున్న చిత్రము యొక్క బోర్డు లేక పోస్టరు వివరణను సిద్ధము చేయుము (3వ పేజీ చూడుము). (తరగతి చర్చ జరుగుచున్నప్పుడు పూర్తి చేయుటకు, ప్రతి తరగతి సభ్యుని కొరకు అసంపూర్తిగా నున్న అటువంటి చిత్రమును ఒక కాగితపు ముక్కపై తయారు చేయుటకు మీరు కోరవచ్చు.)

2. ప్రతి తరగతి సభ్యుడు లేఖనముల యొక్క ఒక ప్రతిని కలిగియుండునట్లు చూడుము. *పరిశుద్ధ దేవాలయము నందు ప్రవేశించుటకు సిద్ధపడుట* అను చిన్న పుస్తకము యొక్క ఒక ప్రతిని కూడా ప్రతి తరగతి సభ్యుని కొరకు ఏర్పాటు చేయుము. తరగతి మూలవస్తువులలో భాగముగా ఇవి ఏర్పాటు చేయబడవలెను.

3. పాఠము యొక్క రెండవ భాగమందు మీకు సహాయపడుటకు అనేక మంది తరగతి సభ్యులను నియమించవలెనని మీరు ఆశించవచ్చు. రక్షణ యొక్క ప్రణాళిక యొక్క ప్రతి భాగము (మర్త్యత్వము పొందక మునుపు జీవితము, పతనము, మొదలగునవి.) క్రింద తెలుపబడిన లేఖనపు సూచనలను మీరు ఒక తరగతి సభ్యునికి ఇవ్వవచ్చును మరియు రక్షణ యొక్క ప్రణాళికను గూర్చి ఈ లేఖనములు ఏమి బోధించునో వివరించుటకు తరగతికి సిద్ధపడి రమ్మని అతడిని లేక ఆమెను అడుగవచ్చు.

4. ఘట్టము 1 వీడియో (5X779) లభ్యమైన యెడల, 13 నిముషాల భాగమైన "ఆనందము కొరకు మనుష్యుని అన్వేషణ" ను చూపవలెనని మీరు ఆశించవచ్చు.

## పాఠ్య సమర్పణ

### దేవాలయము ఒక ఆత్మీయ పాఠశాల

ప్రారంభపు ప్రార్థన చేయుటకు ఒకరిని ఆహ్వానించుము.

ప్రతి పాఠములో లేఖనములు ఉపయోగించబడునని వివరించుము. ప్రతి తరగతికి లేఖనములను తీసుకురమ్మని తరగతి సభ్యులను ప్రోత్సహించుము.

*పరిశుద్ధ దేవాలయము నందు ప్రవేశించుటకు సిద్ధపడుట* యొక్క ఒక ప్రతిని ప్రతి తరగతి సభ్యునికి ఇవ్వుము. ఇది క్రమము కొరకు విద్యార్థి అనుబంధము అని వివరించుము. చిన్న పుస్తకము నుండి మూలవస్తువు పాఠములన్నింటిలో చర్చించబడును మరియు క్రమము బోధించబడుచున్న వారములలో ప్రతి తరగతి సభ్యుడు చిన్న పుస్తకమును చదువవలెను.

దేవాలయము ఒక ఆత్మీయ పాఠశాల అని, రక్షణ యొక్క ప్రణాళిక మరియు జీవితము యొక్క ఉద్దేశము గురించి ఎక్కువగా నేర్చుకొనుటకు అది సహాయపడునని వివరించుట ద్వారా పాఠమును ప్రారంభించుము.

దేవాలయము నందు మనము నేర్చుకొను వాటిలో కొన్నింటిని వివరించు క్రింది వ్యాఖ్యానములను తరగతి సభ్యులు చదవనియ్యుము:

"దేవాలయము, దేవుని యొక్క మధురమైన మరియు పరిశుద్ధ విషయముల యందు సూచన యొక్క పాఠశాల అగును. అన్ని తరముల యొక్క ఆయన కుమారులు మరియు కుమార్తెల తరపున ప్రియమైన తండ్రి యొక్క ప్రణాళికను మనము ఇక్కడ సంక్షేపముగా వర్ణించితిమి. మర్త్యత్వము పొందక మునుపు స్థితి గుండా ఈ జీవితమును దాటి తరువాతి జీవితమునకు మనుష్యుని నిత్య ప్రయాణము యొక్క ఆత్మీయ అన్వేషణను మన ముందు ఇక్కడ మనము సంక్షేపముగా వర్ణించితిమి. వినేవారందరి యొక్క గ్రహింపులో చక్కని సరళత మరియు స్పష్టతతో గొప్ప ముఖ్యమైన మరియు ప్రధాన సత్యములు బోధించబడును" అని అధ్యక్షులు గార్డన్ బి. హింక్లి చెప్పెను ("The Salt Lake Temple," *Ensign*, Mar. 1993, 5–6).

ఎండోమెంటు అనబడు దేవాలయపు విధి, నిత్య జీవితము కొరకు అవసరమైన ఉపదేశమును మనకు ఇచ్చును అని అధ్యక్షులు బ్రిగమ్ యంగ్ బోధించిరి: "మీరు ఈ జీవితమును వదిలి వెళ్ళిన తరువాత, తండ్రి యొక్క సన్నిధికి మీరు తిరిగి వెళ్ళగలుగుటకు మీకు అవసరమైన అన్ని విధులను ప్రభువు యొక్క గృహము నందు పొందుటయే మీ ఎండోమెంటు" (*Discourses of Brigham Young*, sel. John A. Widtsoe [1954], 416).

తరగతి సభ్యులు యోహాను 17:3 చదవనియ్యుము.

- మనము పొందగల అతి ముఖ్యమైన జ్ఞానము గురించి ఆ లేఖనము ఏమి బోధించుచున్నది?

దేవాలయములో, మనము పరలోకపు తండ్రి మరియు యేసు క్రీస్తు గురించి ఎక్కువగా నేర్చుకొనెదము మరియు మనము వారితో మన సంబంధమును బలపరచుకొనగలము అని వివరించుము. విమోచన యొక్క ప్రణాళిక లేక రక్షణ యొక్క ప్రణాళిక వంటి వివిధ శీర్షికల ద్వారా లేఖనములలో సూచించబడిన, మన కొరకు వారి ప్రణాళికను గూర్చి మనము నేర్చుకొనెదము.

"వారి దేవుడైన ప్రభువు వారిని ఆజ్ఞాపించిన వాటన్నింటిని వారు చేయుదురేమో చూచుటకు ఇకపై మనము వారిని పరీక్షించెదము" (అబ్రాహాము 3: 25).


- ఇప్పటి వరకు మీ జీవితములో రక్షణ యొక్క ప్రణాళిక గురించి నేర్చుకొనుటకు మీకు సహాయపడినదేది?
- రక్షణ యొక్క ప్రణాళిక గురించి మీ గ్రహింపు మీ జీవితమును ఏ విధముగా దీవించెను?

## దేవాలయము నందు మనకు రక్షణ యొక్క ప్రణాళిక బోధించబడును

దేవాలయపు ఎండోమెంటులో భాగముగా రక్షణ యొక్క ప్రణాళిక బోధించబడును అని వివరించుము. పాఠము యొక్క ఈ భాగము దేవాలయములో ఈ బోధనలను గ్రహించుటకు తరగతి సభ్యులు సిద్ధపడుటకై సహాయము చేయును.

సూచనలను గ్రహించుటకు తరగతి సభ్యులకు సహాయపడుటకై లేఖనములను ఉపయోగించుచూ, బోర్డు మీద అసంపూర్తిగా నున్న వివరణను సూచించుము మరియు క్రింది సమాచారమును పునర్వీక్షించుము. లేఖనములు చర్చించబడుచుండగా, చార్టు మీద సరియైన వరసలో వాటిని వ్రాయుము (పూర్తియైన చార్టును 5వ పేజీలో చూడుము). చార్టు యొక్క తమ స్వంత ప్రతులను తరగతి సభ్యులు కలిగియున్న యెడల, తమ చార్టులకు లేఖన సూచనలను వారు జత చేయునట్లు చేయుము.

మీకు సహాయము చేయుటకు తరగతి సభ్యులను మీరు నియమించిన యెడల, రక్షణ యొక్క ప్రణాళిక గురించి వారి సమాచారమును సమర్పించమని వారిని అడుగుము. ఈ చర్చ క్రింది ప్రశ్నలపై కేంద్రీకరించునని వివరించుము: మానవులు ఎక్కడ నుండి వచ్చారు? మనము భూమిపై ఎందుకు ఉన్నాము? ఈ జీవితము తరువాత మనము ఎక్కడికి వెళ్ళుచున్నాము?




## మర్త్యత్వము పొందక మునుపు జీవితము

1. మనము దేవుడు, మన పరలోకపు తండ్రి యొక్క ఆత్మీయ పిల్లలము మరియు భూమి పైకి రాకమునుపు మనము ఆయనతో జీవించితిమి (రోమా 8: 16–17 చూడుము).
2. పరలోకపు తండ్రి పరలోకమందు గొప్ప సభకు పిలుపునిచ్చెను (అబ్రాహాము 3: 22–23 చూడుము). మన నిత్య వృద్ధి మరియు సంతోషము కొరకు రక్షణ యొక్క ప్రణాళిక అనబడు ఒక ప్రణాళికను ఆయన సమర్పించెను. ఆయన ప్రణాళికను అనుసరించుటకు మనము ఎన్నుకొంటిమి.
3. ప్రణాళికతో సమ్మతించుచు, పరలోకపు తండ్రి యొక్క ప్రథమ కుమారుడైన యేసు క్రీస్తు, మన రక్షకునిగా ఉండుటకు తనకుతాను ఒప్పుకొనెను (మోషే 4: 2; అబ్రాహాము 3: 27 చూడుము).
4. దేవుని యొక్క మరియొక కుమారుడైన అపవాది, పరలోకపు తండ్రి యొక్క ప్రణాళికకు వ్యతిరేకముగా తిరుగుబాటు చేసెను మరియు “మానవుని కర్తృత్వమును నాశనము చేయజూచెను.” అతడు మరియు అతని అనుచరులు పరలోకము నుండి వెళ్ళగొట్టబడిరి మరియు భౌతిక శరీరమును పొందుట మరియు మర్త్యత్వమును అనుభవించుట యొక్క ప్రత్యేకాధికారములను నిరాకరించిరి. ఇప్పుడు సాతాను అని పిలువబడు అపవాది, మానవజాతి అంతటిని దుర్మార్గులుగా ఉండునట్లు శోధించుట ద్వారా వారిని తన వలె దీన స్థితి లోనికి తెచ్చుటకు ఎల్లప్పుడు ప్రయత్నించెను (మోషే 4: 1, 3–4; 2 నీఫై 2: 17–18 చూడుము).

## పతనము

1. భూమి పైకి వచ్చుటకు పరలోకపు తండ్రి యొక్క పిల్లలలో ఆదాము మరియు హవ్వ మొదటివారుగా ఎన్నుకొనబడిరి మరియు ఏదెను తోటలో ఉంచబడిరి. ఆ సమయమందు, వారి శరీరములు మర్త్య శరీరములు కావు (మోషే 3: 7–8, 21–23 చూడుము).
2. ఆదాము మరియు హవ్వ దేవుడు వారిని తినవద్దని నిషేధించిన ఫలమును తినుటకు ఎన్నుకొనిరి. ఫలితముగా, వారు దేవుని సన్నిధి నుండి వేరుచేయబడిరి. ఈ ఎడబాటును ఆత్మీయ మరణము అందురు. వారు మర్త్యులైరి, అనగా అర్థము వారి భౌతిక శరీరములు క్రమముగా మరణించును. వారు పిల్లలను కూడా కనగలిగిరి. మర్త్య స్థితికి మారుటను పతనము అందురు (2నీఫై 2: 19–25; సి & ని 29: 40–41 చూడుము).

## మర్త్య జీవితము

1. మర్త్యత్వము పొందక మునుపు జీవితములో పరలోకపు తండ్రి యొక్క ప్రణాళికను అనుసరించుటకు ఎన్నుకొనిన వారందరు ఈ భూమిపై జన్మించుట ద్వారా భౌతిక శరీరమును పొందెదరు. మనము భౌతికముగా ఆయన సన్నిధిలో లేనప్పుడు, మనము మన జీవితములలో నడిపింపు కొరకు విశ్వాసమును ఉపయోగించుటకు మరియు పరలోకపు తండ్రి యొక్క ఆజ్ఞలకు లోబడి యుండుటకు సంసిద్ధతతో ఉన్నామా లేదా అని చూచుటకు మన మర్త్య జీవితములో మనము పరీక్షించబడెదము (ఆల్మా 34: 32; అబ్రాహాము 3: 24–26 చూడుము).

2. మర్త్యత్వములో, అతడు లేక ఆమె దేవుడిని అనుసరించెదరా లేక సాతానును అనుసరించెదరా అని ఎన్నుకొనుటకు ప్రతి ఒక్కరు స్వతంత్రులై ఉన్నారు (2నీఫై 2: 27 చూడుము).

### మరణము మరియు పునరుత్థానము

1. మనము మరణించినప్పుడు, మన ఆత్మలు ఆత్మ లోకము లోనికి ప్రవేశించును మరియు మన శరీరములు భూమిపై ఉండును. శరీరము మరియు ఆత్మ వేరు చేయబడిన ఈ సమయము మన పునరుత్థానము యొక్క సమయము వరకు కొనసాగును. నీతిమంతుల ఆత్మలు పరదైసు అని పిలువబడిన సమాధానము మరియు సంతోషము యొక్క స్థితి లోనికి చేర్చుకొనబడును. దుర్మార్గుల ఆత్మలు అంధకారము యొక్క స్థితిలో ఉంచబడును, కొన్ని సార్లు అది చెరసాల అని చెప్పబడినది (ఆల్మా 40: 9–14 చూడుము; 1పేతురు 3: 19 కూడా చూడుము).

2. పునరుత్థానము చెందుట ద్వారా శారీరక మరణమును జయించుటకు యేసు క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్తఃము మరియు పునరుత్థానము మానవులందరి కొరకు మార్గమును ఇచ్చును. పునరుత్థానము అనగా మన ఆత్మలు మరియు పరిపూర్ణ శరీరములు నిత్యత్వము కొరకు ఏకమగుట అని అర్థము (1కొరింథీయులకు 15: 22; 2నీఫై 9: 10–13; ఆల్మా 11:42–44 చూడుము).

“సువార్త యొక్క శాసనములు మరియు విధులకు లోబడియుండుట ద్వారా, క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్తము ద్వారా మానవజాతి మొత్తము రక్షించబడునని మేము విశ్వసించెదము” (విశ్వాస ప్రమాణములు 1: 3).

3. మనము దేవుని యొక్క సమక్షములో నివసించగలుగునట్లు పాపముల నుండి క్షమించబడుటకు మరియు పరిశుద్ధపరచబడుటకు కూడా యేసు క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్తఃము మనకొరకు మార్గమును ఇచ్చును. గెత్సేమనె అనబడు చోట మరియు సిలువ పైన మానవులందరి పాపముల కొరకు రక్షకుడు శిక్ష ననుభవించెను. ఆయన ప్రాయశ్చిత్తఃము ఫలితముగా మనము మన పాపముల నిమిత్తము పశ్చాత్తాప పడవచ్చును మరియు క్షమాపణను పొందవచ్చును.మనము సువార్తను జీవించినప్పుడు, నిత్య జీవితము యొక్క బహుమానమును పొందుటకు మరియు యేసు క్రీస్తు వలె అగుటకు మనము అర్హులము కాగలము (మోషైయ 3: 5–12 చూడుము).

### మహిమ యొక్క రాజ్యములు

పునరుత్థాన సమయమందు, ప్రతి వ్యక్తి ఒక మహిమ రాజ్యమునకు అప్పగించబడును. దేవుని యొక్క ఆజ్ఞలకు లోబడియుండని వారి కంటే నీతిమంతులు అధిక ఆనందము మరియు ఆశీర్వాదములను హక్కుగా పొందెదరు (1 కొరింథీయులకు 15: 35, 40–42).

1. యేసు క్రీస్తు యొక్క సువార్తను లేక యేసు యొక్క సాక్ష్యమును లేక దేవుని యొక్క ప్రవక్తలను అంగీకరించని వారు మరియు పాపపూరితమైన జీవితములను జీవించిన వారి కొరకు, నిమ్న రాజ్యము (సి & ని 76: 81–88, 98–103 చూడుము).

2. సాతానుచే తప్పు త్రోవలో నడిపించబడిన భూమి పైనున్న గౌరవనీయులైన జనుల కొరకు మరియు యేసు క్రీస్తు యొక్క సాక్ష్యమందు శూరులు కాని వారి కొరకు, మధ్య రాజ్యము (సి & ని 76: 71–79 చూడుము).

3. ఆజ్ఞలకు లోబడిన వారు మరియు విధులను పొంది, యేసు క్రీస్తు నందు విశ్వాసముచేత అన్నింటిని జయించి మరియు హృదయశుద్ధిగల వారి కొరకు ఉన్నత రాజ్యము ప్రత్యేకించబడినవి ( సి & ని 76: 50–70 చూడుము).

క్రింది ప్రశ్నలకు జవాబివ్వమని తరగతి సభ్యులను అడుగుము:

• రక్షణ యొక్క ప్రణాళిక గురించి ఇంతకు ముందు మీరు ఎరుగని దేనిని గురించి మీరు నేర్చుకొంటిరి?

• ఈ గొప్ప ప్రణాళికలో యేసు క్రీస్తు యొక్క పాత్ర గురించి మీరు ఆలోచించినప్పుడు మీరు ఏ విధముగా భావించెదరు?

• వారి ప్రణాళిక కొరకు మనము కృతజ్ఞత కలిగియున్నామని పరలోకపు తండ్రి మరియు యేసు క్రీస్తులకు మనము ఎట్లు చూపగలము?


రక్షణ యొక్క ప్రణాళికలో రక్షకుని ప్రాయశ్చిత్తము యొక్క గొప్ప ప్రాముఖ్యతను నొక్కి చెప్పుటకు, మూడవ విశ్వాస ప్రమాణమును పూర్తయిన చార్టు క్రింద చూపిన విధముగా వ్రాయుము.

## ముగింపు

ఈ ప్రణాళికను గురించిన జ్ఞానమును, మన జీవితములలో గొప్ప ఆశీర్వాదములను తెచ్చు జ్ఞానమును దేవాలయము మనకు ఇచ్చునని నొక్కి చెప్పుము. రక్షణ యొక్క ప్రణాళికను మీరు అర్థము చేసుకొని మరియు సువార్త యొక్క నియమములను జీవించుట వలన మీరు పొందిన ఆశీర్వాదములను గూర్చి మీ సాక్ష్యమునిమ్ము.

"ఆనందము కొరకు మనుష్యుని అన్వేషణ" ను చూపుట ద్వారా ముగించవలెనని మీరు కోరవచ్చును.

ముగింపు ప్రార్థన చేయుటకు ఒకరిని ఆహ్వానించుము.




" సువార్త యొక్క శాసనములకు మరియు విధులకు లోబడియుండుటచేత క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్తము ద్వారా మానవాళి అంతయు రక్షింపబడునని మేము విశ్వసించుచున్నాము" (విశ్వాస ప్రమాణములు 1: 3).

# 2 దేవాలయము నందు ప్రవేశించుటకు మనము తప్పక యోగ్యత కలిగియుండవలెను

"సంఘము యొక్క ప్రతి సభ్యుడు దేవాలయపు యోగ్యతను కలిగియుండవలెను అనునది నా హృదయము యొక్క లోతైన కోరిక. యుక్తవయస్సులో నున్న ప్రతి సభ్యుడు చలామణిలో నున్న దేవాలయపు సిఫారసును కలిగియుండి మరియు దాని కొరకు యోగ్యత కలిగియుండవలెనని నేను ఆశించెదను" (అధ్యక్షులు హోవార్డ్ డబ్ల్యు. హంటర్).

## ఉద్దేశము

దేవాలయము నందు ప్రవేశించుటకు వారు తప్పక యోగ్యత కలిగియుండవలెనని తరగతి సభ్యులు గ్రహించుటకు సహాయము చేయుట.

### సిద్ధపాటు

1. ఈ పాఠమునకు ముందుగానే, దేవాలయపు సిఫారసును పొందు క్రమమును గురించి సమాచారమును ఇచ్చుటకు బిషప్పు లేక శాఖాధ్యక్షుడిని ఆహ్వానించుము. "దేవాలయపు సిఫారసును పొందు క్రమము ఒక ఆశీర్వాదము" అను భాగములోని 10–11 పేజీలలో ఈ సమర్పణ కొరకు సూచించబడిన మూలవస్తువు ఇవ్వబడినది. బిషప్పు అందుబాటులో లేని యెడల, అతని సలహాదారులలో ఒకరిని ఈ సమర్పణను చేయమని మీరు అడుగవచ్చు.
2. క్రింది వ్యాఖ్యానమును బోర్డు లేక ఒక పోస్టరు పై వ్రాయుము: "ప్రభువైన యేసుక్రీస్తు యొక్క జీవితము మరియు ఉదాహరణ పట్ల మరింత శ్రద్ధ కలిగి జీవించుటకు సంఘము యొక్క సభ్యులందరిని నేను ఆహ్వానించుచున్నాను" (President Howard W. Hunter, in Conference Report, Oct. 1994, 7; or *Ensign*, Nov. 1994, 8).

## పాఠ్య సమర్పణ

ప్రారంభపు ప్రార్థన చేయుటకు ఒకరిని ఆహ్వానించుము.

వారికి ఏమైనా సందేహాలు ఉన్నాయేమోనని తరగతి సభ్యులను అడుగుము. మీ సామర్థ్యమునకు తగినట్లుగా మరియు ప్రభువు యొక్క ఆత్మచే నడిపించబడినట్లుగా అన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చుటకు తగినంత సమయమును తీసుకొనుము. దేవాలయపు కార్యమును గురించి కొన్ని విషయాలు దేవాలయము వెలుపల చర్చించరాదని జ్ఞాపకముంచుకొనుము.

దేవాలయము నందు ప్రవేశించు వారు సువార్తను జీవించుట మరియు ఆజ్ఞలను పాటించుట ద్వారా పరలోకపు తండ్రి మరియు యేసు క్రీస్తు యందు తమ విశ్వాసమును తప్పక చూపవలెనని వివరించుము. వారు నైతికముగా తప్పక పరిశుద్ధముగా ఉండవలెను, దశమభాగమును పూర్తిగా చెల్లించవలెను, బుద్ధి వాక్యమునకు లోబడి యుండవలెను, సబ్బాతుదినమును పరిశుద్ధముగా ఆచరించవలెను మరియు అన్ని ఇతర మార్గములలో నీతిగా జీవించుటకు ప్రయత్నించవలెను. వారు బిషప్పు లేక శాఖాధ్యక్షుడు మరియు స్టేకు లేక మిషను అధ్యక్షునిచేత కూడా తప్పక మౌఖిక సంభాషణ జరుపబడవలెను మరియు దేవాలయపు సిఫారసును పొందుటకు యోగ్యులుగా కనుగొనబడవలెను. యోగ్యత కలిగియుండి దేవాలయమునకు హాజరగుటకు తరగతి సభ్యులు తప్పక జీవించుచున్న కొన్ని సువార్త నియమములు మరియు ఆజ్ఞలను ఈ పాఠము పునర్వీక్షించును.

### నైతిక పరిశుద్ధత

నైతికముగా పరిశుద్ధముగా నుండుటకు గల గొప్ప ప్రాముఖ్యతను ప్రభువు మరియు ఆయన ప్రవక్తలు తిరిగి మరలా బోధించిరని వివరించుము. అధ్యక్షులు గార్డన్ బి. హింక్లీ బోధించెను: "వివాహమునకు ముందు పవిత్రత యందు మరియు వివాహానంతరము పూర్తి నమ్మకము యందు మేము విశ్వసించెదము. అది దానిని సంక్షేపము చేయును. జీవించుటలో సంతోషమునకు మార్గమదియే. సంతృప్తికి మార్గమదియే. అది హృదయమునకు

సమాధానమును మరియు గృహమునకు సమాధానమును తెచ్చును" (in Conference Report, Oct. 1996, 68; or *Ensign*, Nov. 1996, 49).

క్రింది లేఖనములను కలిసి చదువుము:

సిద్ధాంతము మరియు నిబంధనలు 42: 22–24 ( మన భార్య లేక భర్తను ప్రేమించమని మరియు మరిదేనిని వెదుకరాదని ప్రభువు మనలను ఆజ్ఞాపించెను; వ్యభిచారము చేయ రాదని ఆయన మనలను ఆజ్ఞాపించెను.)

సిద్ధాంతము మరియు నిబంధనలు 121: 45 ("సుగుణము మన ఆలోచనలను నిరంతరము అలంకరించనిమ్ము" అని ప్రభువు మనలను ఆజ్ఞాపించెను.)

1 తిమోతి 4: 12 (మనము పవిత్రత యొక్క మాదిరిగా ఉండవలెను.)

1నీఫై 10: 21 (అపవిత్రమైన వస్తువేదియు దేవునితో నివసింపజాలదు.)

విశ్వాస ప్రమాణములు 1: 13 (పవిత్రముగా మరియు సుగుణముగా నుండుట యందు మేము విశ్వసించెదము.)

• నైతిక పరిశుద్ధత గురించి ప్రభువు అధికముగా ఎందుకు నొక్కి వక్కాణించెను?

• మన చుట్టూ ఉన్న ప్రపంచములో మనము చూడగల అనైతికత యొక్క కొన్ని ఫలితములేవి? నైతికముగా పరిశుద్ధమయిన జీవితమును జీవించుట యొక్క కొన్ని ఆశీర్వాదములేవి?

బోర్డు లేక ఒక పోస్టరు పై మీరు వ్రాసిన వాఖ్యానమును చూడమని పాల్గొనువారికి చెప్పుము (ఈ పాఠములోని "సిద్ధపాటు" భాగమును చూడుము).

• ప్రపంచపు శోధనలను ఎదుర్కొనుటకు మరియు నైతికముగా పరిశుద్ధమయిన జీవితములను జీవించుటకు మనకు మరియు మన పిల్లలకు ఈ సలహా ఏ విధముగా సహాయపడగలదు?

## దశమభాగము

సిద్ధాంతము మరియు నిబంధనలు 119: 4 చదువమని తరగతి సభ్యులను అడుగుము.

సరియైన దశమభాగమును గురించి ప్రధాన అధ్యక్షత్వము క్రింది వివరణను ఇచ్చెనని చెప్పుము: "మనకు తెలిసిన సులువైన వ్యాఖ్యానమే ప్రభువు యొక్క వ్యాఖ్యానము, అదేమనగా సంఘము యొక్క సభ్యులు 'సంవత్సరములో వారికి వచ్చే వడ్డీ మొత్తములో పది శాతము' చెల్లించవలెను, అనగా ఆదాయము మొత్తములో అని గ్రహించవలెను" (First Presidency letter, 19 Mar. 1970). దశమభాగపు నిధులు, సమావేశ స్థలములు మరియు దేవాలయములు నిర్మించుటకు, మిషనరీ పనికి సహకారమిచ్చుటకు మరియు భూమిపై దేవుని రాజ్యమును నిర్మించుటకు ఉపయోగించబడును.

అధ్యక్షులు జేమ్స్ ఇ. ఫాస్ట్ నుండి క్రింది వ్యాఖ్యానమును పంచుము:

"దశమభాగము అనునది ఒక నియమము, అది ప్రపంచములోని సంఘ సభ్యులు, ధనిక మరియు పేద ఇరువురి యొక్క వ్యక్తిగత ఆనందము మరియు క్షేమమునకు మూలాధారము. దశమభాగము, అర్పణ యొక్క నియమము మరియు పరలోకము యొక్క కిటికీలను తెరచు తాళపుచెవి.... దశమభాగమును చెల్లించని సంఘ సభ్యులు తమ సభ్యత్వమును కోల్పోరు; వారు ఆశీర్వాదములను మాత్రమే కోల్పోవుదురు" (in Conference Report, Oct. 1998, 73–74; or *Ensign*, Nov. 1998, 58–59).

క్రింది లేఖనములను తరగతి సభ్యులతో పునర్వీక్షించుము:

లేవీయకాండము 27: 30 (దశమభాగము యెహోవా సొమ్ము; అది యెహోవాకు ప్రతిష్ఠితమగును.)

మలాకీ 3: 8–11 (మనము మన దశమభాగములను చెల్లించనప్పుడు మనము దేవుని వద్ద దొంగిలించుచున్నాము; దశమభాగము చెల్లించు వారిని దేవుడు విస్తారముగా దీవించును.)

• మీరు దశమభాగమును చెల్లించినందువలన మీరు పొందిన ఆశీర్వాదములేవి?

• మనము మన దశమభాగమును చెల్లించనప్పుడు మనము దేవుని వద్ద ఎందుకు దొంగిలించుచున్నాము? (సి & ని 104: 14.)

దశమభాగమును నిశ్చయించుటలో తమ బిషప్పు లేక శాఖాధ్యక్షుడిని కలుసుకొనుటకు మరియు వారు పూర్తి దశమభాగమును చెల్లించుచున్నారో లేదో అతనికి తెలియజేయుటకు ప్రతి సంవత్సరము సభ్యులు అడుగబడెదరని వివరించుము. ఈ ముఖ్యమైన ఆజ్ఞను వారు ఎంత చక్కగా నెరవేర్చుచున్నారో లెక్కించుటకు సభ్యుల కొరకు ఈ సమావేశము ఒక అవకాశము.

## బుద్ధి వాక్యము

మనము దేవాలయము నందు ప్రవేశించుటకు ముందు, మన జీవితాలను ఆత్మీయముగా మరియు శారీరకముగా అపరిశుభ్రముగా మరియు అనారోగ్యముగా చేయు దురలవాట్లను మనము కలిగియుండరాదని ప్రభువు ఆశించుచున్నారని వివరించుము.

క్రింది లేఖనములలో అన్నింటిని లేక కొన్నింటిని చదువుము:

1 కొరింథీయులకు 3: 16–17 (మన శరీరములు దేవుని ఆలయములు మరియు అవి పాడుచేయబడరాదు.)

సిద్ధాంతము మరియు నిబంధనలు 89 (ఈ బయల్పాటు బుద్ధి వాక్యముగా పిలవబడెను. 1–9 వచనములు మనము మన శరీరముల లోనికి తీసుకోకూడని వాటి గురించి చర్చించును;10–17 వాక్యములు మన శరీరముల కొరకు మంచివగు వాటి గురించి చర్చించును; 18–21 వాక్యములు ఆయన ఆజ్ఞలను పాటించిన వారికి ప్రభువు యొక్క వాగ్దానములను గురించి వివరించును.)

• బుద్ధివాక్యములో మనకు ఇవ్వబడిన ఆజ్ఞలను అతిక్రమించుటకు ప్రపంచములోని ఏ విషయాలు నేడు మనలను ప్రభావితము చేయుచున్నవి?

• బుద్ధివాక్యమును పాటించుటకు మనకు మరియు మన పిల్లలకు మనము ఏ విధముగా సహాయపడగలము?

సిద్ధాంతము మరియు నిబంధనలు 29: 34 చదువమని తరగతి సభ్యులను అడుగుము.

• బుద్ధివాక్యమునకు లోబడియుండుట మనలను ఆత్మీయముగా మరియు శారీరకముగా ఎట్లు దీవించునని మీరనుకొనుచున్నారు?

• ఈ ఆజ్ఞలను పాటించుట ద్వారా మనము పొందగల కొన్ని “జ్ఞానము యొక్క గొప్ప నిధులు” (సి & ని 89: 19) ఏవి?

అధ్యక్షులు బాయిడ్ కె. పాకర్ నుండి క్రింది వ్యాఖ్యానమును పంచుము:

“ఆత్మీయముగా మీరు ఏమి నేర్చుకున్నారు అనునది కొంత వరకు మీరు మీ శరీరమును ఏ విధముగా ఆదరించుచున్నారనే దానిపై ఆధారపడును. అందువలన బుద్ధివాక్యము చాలా ముఖ్యమైనది.

“ఈ బయల్పాటు ద్వారా నిషేధించబడిన అలవాటు కాగల పదార్థములు—టీ, కాఫీ, మద్యము, పొగాకు వంటివి—దురభ్యాసము కాగల ఇతర మందుల వలె, ఆత్మీయ సంభాషణ యొక్క సున్నితమైన భావనలలో జోక్యము చేసుకొనును.

“బుద్ధివాక్యమును అశ్రద్ధ చేయకుము, దాని వలన దానిని పాటించిన వారికి వాగ్దానము చేయబడిన ‘జ్ఞానము యొక్క గొప్ప నిధులు, దాచియుంచబడిన నిధులు కూడా’ కోల్పోవలసిరావచ్చు. మరియు మంచి ఆరోగ్యము అనునది అదనపు ఆశీర్వాదము” (in Conference Report, Oct. 1994, 78; or *Ensign*, Nov. 1994, 61).

## సబ్బాతు దినము

నిర్గమకాండము 20: 8–11 కలిసి చదువుము.

ప్రభువు యొక్క జనులు సబ్బాతు దినమును పరిశుద్ధముగా ఆచరించవలెనని ఎల్లప్పుడూ ఆజ్ఞాపించబడిరని వివరించుము. ఆ విధముగా చేయు వారికి ప్రభువు గొప్ప ఆశీర్వాదములను వాగ్దానము చేసెను.

సిద్ధాంతము మరియు నిబంధనలు 59: 9–13 చదువమని తరగతి సభ్యులను అడుగుము.

• సబ్బాతు దినమును పరిశుద్ధముగా ఆచరించుటకు ప్రభువు చేత ఇవ్వబడిన ముఖ్య కారణములేవి?

• సబ్బాతు దినము గురించి మన పరిశీలనకు సిద్ధాంతము మరియు నిబంధనలు 59:9–13 ఏ విధముగా దారి చూపగలదు?

• సబ్బాతును పరిశుద్ధముగా ఆచరించు వారికి వాగ్దానము చేయబడిన కొన్ని ఆశీర్వాదము లేవి?

ఈ చర్చలో భాగముగా, ఎల్డర్ జేమ్స్ ఇ. ఫాస్ట్‌చే బోధించబడిన క్రింది నియమములను పంచుము:

"సబ్బాతును ఘనపరచుమని దేవుడు మనలను ఎందుకు అడిగెను? నేను అనుకొనుచున్న కారణములు ముఖ్యముగా మూడు. మొదటిది విశ్రాంతి మరియు పునఃప్రారంభము కొరకు గల శారీరక అవసరతకు సంబంధించినది.....

"నా ఉద్దేశములో రెండవ కారణము అత్యంత ఆవశ్యకమైనది. ఇది మన ఆత్మ యొక్క పునరుద్ధరణ మరియు బలము కొరకు గల అవసరతకు సంబంధించినది.....

"మూడవ కారణము మూడింటిలోనూ అతి ముఖ్యమైనది కావచ్చు. ఇది దేవుని కొరకు మన ప్రేమను వ్యక్తపరచుటకై ఆజ్ఞలకు లోబడియుండుటకు సంబంధించినది. ఆయన ఆజ్ఞలను పాటించుటకు రక్షకుని పట్ల తమ ప్రేమ తప్ప ఇతర కారణములు అవసరము లేని వారు ధన్యులు" (in Conference Report, Oct. 1991, 46–47; or *Ensign*, Nov. 1991, 35).

• మీరు సబ్బాతును పరిశుద్ధముగా ఆచరించుట వలన మీ జీవితములో వచ్చిన కొన్ని ఆశీర్వాదము లేవి?

నేడు చర్చించిన ఆజ్ఞలను బట్టి జీవించుటకు తమనుతాము ఒప్పగించుకొనమని తరగతి సభ్యులను అడుగుము. నైతికముగా శుద్ధిగా ఉండుట, దశమభాగము మరియు సబ్బాతు దినమును ఆచరించుట. అప్పుడు వారు దేవాలయమునకు హాజరగుటకు బాగుగా సిద్ధపడి యుండగలరు మరియు ప్రభువు నుండి ఎక్కువ ఆశీర్వాదములను పొందెదరు.

## దేవాలయపు సిఫారసును పొందు క్రమము ఒక ఆశీర్వాదము

సభ్యులు దేవాలయమునకు వెళ్ళుటకు ముందు, వారిలో ప్రతి ఒక్కరు దేవాలయపు సిఫారసు పొందుటకు తప్పక యోగ్యులుగా కనుగొనబడవలెను అని వివరించుము. క్రింది వ్యాఖ్యానములో వివరించినట్లు, ఈ సిఫారసును పొందు క్రమము ప్రతి వ్యక్తి యొక్క జీవితమును ఆశీర్వదించగలదు:

" మన వ్యక్తిగత యోగ్యత గురించి ప్రశ్నలడుగు బాధ్యతను బిషప్పు కలిగియున్నారు. సంఘము యొక్క సభ్యునిగా మీకు ఈ మౌఖికసంభాషణ చాలా ముఖ్యమైనది, ఎందుకనగా ప్రభువు యొక్క నియమిత సేవకునితో కలిసి మీ జీవితము యొక్క మార్గదర్శకత్వమును వెదుకు సందర్భమిది. మీ జీవితములో ఏదైనా పొరపాటు జరిగిన యెడల దానిని సరిదిద్దుకొనుటకు బిషప్పు మీకు సహాయపడగలరు. ఈ పద్ధతి ద్వారా, మీరు ఇశ్రాయేలు లోని సాధారణ న్యాయాధిపతితో సంప్రదింపులు జరుపుచున్నప్పుడు, ప్రభువు యొక్క అనుమతితో దేవాలయము నందు ప్రవేశించుటకు మీ యోగ్యతను మీరు ప్రకటించగలరు లేక నిర్ధారించుకొనుటకు మీరు సహాయము చేయబడెదరు" (పరిశుద్ధ దేవాలయము నందు ప్రవేశించుటకు సిద్ధపడుట, 3).

మొదటి సారి దేవాలయపు సిఫారసును కోరుచున్న సభ్యులతో మరియు దేవాలయము నందు వివాహము చేసుకొనుటకు ప్రణాళిక చేయుచున్న వారందరితో బిషప్పు లేక శాఖాధ్యక్షుడు మరియు స్టేకు లేక మిషను అధ్యక్షుడు మౌఖికసంభాషణ జరిపెదరని వివరించుము. తమ దేవాలయపు సిఫారసుల యొక్క పునఃసృష్టిని కోరుచున్న వారితో బిషప్పరికు లోని సలహాదారులు మరియు స్టేకు అధ్యక్షత్వము మౌఖికసంభాషణ జరుపవచ్చు.

ఈ సమయములో, బిషప్పు లేక శాఖాధ్యక్షుడు లేక బిషప్పరికు లోని సలహాదారులలో ఒకరు దేవాలయపు సిఫారసుల గురించి తమ సమర్పణను చేయునట్లు చూడుము. మౌఖికసంభాషణలో అడిగే ప్రశ్నలను అతడు సమూహములో చదువరాదు, కాని దేవాలయపు సిఫారసు కొరకు వారు మౌఖికసంభాషణ జరుపబడినప్పుడు తరగతి సభ్యులు అడుగబడు వాటి గురించి సూచనలను అతడు సమర్పించవచ్చు. క్రింది వ్యాఖ్యానములను సూచనల వలె ఉపయోగించవచ్చు:

దేవాలయపు సిఫారసును కోరుచున్న సభ్యులు పరలోకపు తండ్రి, ప్రభువైన యేసుక్రీస్తు మరియు పరిశుద్ధాత్మ యొక్క సాక్ష్యములను కలిగియుండవలెను. వారు ప్రభువు యొక్క ప్రవక్తను, ఇతర సాధారణ అధికారులను మరియు వారి స్థానిక సంఘ నాయకులను ఆమోదించవలెను. సంఘము నుండి బహిష్కరించబడిన లేక వారి బోధనలు లేక అలవాట్లు సువార్తకు వ్యతిరేకముగా నున్న వ్యక్తులు లేక సమూహములతో వారు సహవాసము చేయరాదు లేక కనికరము చూపరాదు.

సిఫారసులను కోరుచున్న వారు విశ్వాసపూరితముగా సంస్కారపు సమావేశములకు, యాజకత్వపు సమావేశములకు మరియు ఇతర సంఘ సమావేశములకు హాజరగుచుండవలెను. యాజకత్వపు అధికారము ద్వారా ఇవ్వబడిన తమ పిలుపులను వారు న్యాయముగా నెరవేర్చుచుండవలెను. దశమభాగమును పూర్తిగా చెల్లించుట, మాట మరియు చేతలలో నిజాయితీగా నుండుట మరియు టీ, కాఫీ, మద్యము, పొగాకు, మరియు ఇతర హానికర మరియు అలవాటుపడగల పదార్థములను ఉపయోగించకుండుటతో కలిపి ప్రభువు యొక్క ఆజ్ఞలన్నింటిని పాటించుటకు గట్టిగా ప్రయత్నించుచుండవలెను.

“ప్రభువు యొక్క దేవాలయమును వారి సభ్యత్వము యొక్క గొప్ప చిహ్నముగా మరియు వారి మిక్కిలి పరిశుద్ధ నిబంధనల కొరకు దైవికమైన పరిసరముగా ఏర్పాటు చేయుటకు సంఘము యొక్క సభ్యులను నేను ఆహ్వానించుచున్నాను” (అధ్యక్షులు హోవార్డ్ డబ్ల్యు. హంటర్).

వారు స్వచ్ఛమయిన మరియు నీతియుక్తమయిన జీవితములను జీవించుచుండవలెను మరియు వారు చట్టప్రకారము వివాహమాడిన భర్త లేక భార్యతో తప్ప మరెవరితోను శారీరక సంబంధములను కలిగియుండుటను నిషేధించు ప్రభువు యొక్క పవిత్రత యొక్క చట్టమునకు వారు లోబడియుండవలెను. తమ కుటుంబములలోని ఇతర సభ్యులతో ఆత్మీయ మరియు భౌతిక సంబంధాలలో వారు సువార్త నియమములను అనుసరించుచుండవలెను. ఇతరులను ఆత్మీయముగా, భౌతికముగా, మానసికముగా లేక భావప్రేరితముగా దూషించుట యందు వారు చేరియుండరాదు.

వారు తమ పాపములను ఒప్పుకొని మరియు వాటిని విడచిపెట్టుటకు సిద్ధముగా ఉండవలెను. నీతిని అతిక్రమించుట, కుటుంబ సభ్యులను దూషించుట, సంఘము నుండి బహిష్కరించబడిన సమూహములు లేక అలవాట్లతో సహవాసము లేక దేశ చట్టములను ఉల్లంఘించుట వంటి తీవ్రమైన పాపములను దేవాలయపు సిఫారసు మౌఖికసంభాషణకు చాలాకాలము ముందుగానే బిషప్పు లేక శాఖాధ్యక్షుని వద్ద తప్పక ఒప్పుకొనియుండవలెను. జనులందరికీ ఇవ్వబడిన క్రీస్తు యొక్క వెలుగు అయిన ఒక వ్యక్తి యొక్క మనస్సాక్షి, ఏదైనా ఒక విషయమును బిషప్పు లేక శాఖాధ్యక్షునితో చర్చించవలెనా వద్దా అను సంశయమును లేవనెత్తినప్పుడు బహుశా ఆ విషయము చర్చించబడవలెను.

విడాకులు పొందిన వారు దేవాలయపు సిఫారసు పొందుటకు ముందు బిషప్పు లేక శాఖాధ్యక్షుడు మరియు స్టేకు లేక మిషను అధ్యక్షుని నుండి అనుమతి పొందుట అవసరము. వారు ఎప్పటికప్పుడు చెల్లించవలసిన భరణమును చెల్లించుటతో పాటు విడాకులు పొందినపుడు చేసిన ఒప్పందములన్నింటిని తప్పనిసరిగా ఎల్లప్పుడూ పాటించుచుండవలెను. దేవాలయపు సిఫారసు కోరుచున్న సభ్యులు బిషప్పరికు లోని ఒక సభ్యునిచే లేక శాఖాధ్యక్షునిచే మౌఖికసంభాషణ జరుపబడిన తరువాత తప్పకుండా స్టేకు అధ్యక్షత్వములోని ఒక సభ్యునిచే లేక మిషను అధ్యక్షునిచే మౌఖికము జరుపబడవలెను. ఇది ఎందుకు అవసరమని కొందరు ఆశ్చర్యపోవచ్చు. మనము దేవాలయపు సిఫారసు కోరుచున్నప్పుడు, నిజానికి మనము దేవాలయము నందు ప్రవేశించుటకు ప్రభువు నుండి అనుమతి కోరుచున్నాము. ప్రభువు యొక్క అధికారిక సేవకులైన ఇద్దరు సాక్ష్యుల ముందు మన యోగ్యతకు సాక్ష్యమిచ్చు విశేషావకాశమును మనము కలిగియున్నాము. పరిశుద్ధ దేవాలయము నందు ప్రవేశించుటకు మన యోగ్యతను ప్రభువు యొక్క సేవకుల ముందు స్థిరపరచుటకు ఇది మనకొక ఆశీర్వాదము.

## ముగింపు

దేవాలయమునకు హాజరగుటకు యోగ్యతగా నుండుట మరియు ఎల్లప్పుడూ చలామణి లోనున్న దేవాలయపు సిఫారసును కలిగియుండుట యొక్క ప్రాముఖ్యతను వివరించుటకు, అధ్యక్షులు హోవార్డ్ డబ్ల్యు. హంటర్‌చే క్రింది వ్యాఖ్యానమును పునర్వీక్షించుము:

“ప్రభువు యొక్క దేవాలయమును తమ సభ్యత్వము యొక్క గొప్ప చిహ్నముగా మరియు తమ మిక్కిలి పరిశుద్ధ నిబంధనల కొరకు దైవిక పరిసరముగా ఏర్పరచమని సంఘము యొక్క సభ్యులందరిని నేను ఆహ్వానించుచున్నాను. సంఘము యొక్క ప్రతి సభ్యుడు దేవాలయమునకు యోగ్యత కలిగియుండవలెననునది నా హృదయము యొక్క లోతైన కోరిక యగును. దేవాలయమునకు గల దూరము వెంటనే లేక తరచు దాని

యొక్క ఉపయోగమును అనుమతించకపోయినప్పటికీ, యుక్తవయస్సులో నున్న ప్రతి సభ్యుడు చలామణిలో నున్న దేవాలయపు సిఫారసును కలిగియుండవలెననియు మరియు అందుకు యోగ్యునిగా ఉండవలెననియు నేను ఆశించుచున్నాను" (quoted in Jay M. Todd, "President Howard W. Hunter," *Ensign*, July 1994, 5).

దేవాలయమునకు హాజరగుటకు యోగ్యులుగా మీరు జీవించినపుడు మీ జీవితములోనికి వచ్చిన ఆశీర్వాదముల యొక్క సాక్ష్యమునిమ్ము.

ముగింపు ప్రార్థన చేయుటకు ఒకరిని ఆహ్వానించుము.

# 3 దేవాలయపు కార్యము మన జీవితములలో గొప్ప ఆశీర్వాదములను తెచ్చును

"మీ సేవకులు ఈ గృహము నుండి మీ శక్తిని ధరించి ముందుకు వెళ్ళవలెనని మరియు వారిపై మీ పేరు ఉండవలెనని మరియు మీ మహిమ వారి చుట్టూ ఉండవలెనని, ఓ పరిశుద్ధ తండ్రి, మేము మిమ్ములను అడుగుచున్నాము" (సి మరియు ని 109: 22).

## ఉద్దేశము

దేవాలయము నందు యోగ్యులుగా హాజరగు వారు ప్రభువు నుండి గొప్ప ఆశీర్వాదములను పొందెదరని తరగతి సభ్యులు గ్రహించుటకు సహాయపడుట.

## సిద్ధపాటు

1. ఈ పాఠములో ఉపయోగించబడిన లేఖనములను జాగ్రత్తగా పునర్వీక్షించుము. ఆ విధముగా, మీరు వాటిని గురించి తరగతి చర్చను నడిపించుటకు సిద్ధపడి ఉందురు.
2. దేవాలయపు కార్యము లేక సత్యము యొక్క నిత్య రీతిని గూర్చి తరగతి సభ్యులు ఒక కీర్తనను పాడునట్లు మీరు సిద్ధపడుటకు కోరవచ్చు.
3. కుటుంబ గృహ సాయంకాలము వీడియో అనుబంధము (అంతర్జాతీయము) (5X736) లభ్యమైన యెడల, "దేవాలయములు నిత్య నిబంధనల కొరకైనవి" అను ఆరు నిముషాల భాగమును చూపుటకు మీరు కోరవచ్చు.

## పాఠ్య సమర్పణ

ప్రారంభపు ప్రార్థన చేయుటకు ఒకరిని ఆహ్వానించుము.

వారికి ఏమైనా సందేహాలు ఉన్నాయేమోనని తరగతి సభ్యులను అడుగుము. మీ సామర్థ్యమునకు తగినట్లుగా మరియు ప్రభువు యొక్క ఆత్మచే నడిపించబడినట్లుగా అన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చుటకు తగినంత సమయమును తీసుకొనుము. దేవాలయపు కార్యమును గురించి కొన్ని విషయాలు దేవాలయము వెలుపల చర్చించరాదని జ్ఞాపకముంచుకొనుము.

### దేవాలయపు కార్యము పురాతన కాలము నుండి ఉండెను

దేవాలయపు కార్యము లేక సత్యము యొక్క నిత్య రీతి గురించి ఒక కీర్తనను అందరు కలిసి పాడుట ద్వారా ప్రారంభించుటకు మీరు కోరవచ్చు.

దేవాలయములను నిర్మించమని ప్రభువు ఎల్లప్పుడూ ఆయన జనులను ఆజ్ఞాపించెనని వివరించుము. దేవాలయములలో జరుపబడవలసిన కార్యమును ఆయన బయలుపరచెను.

- లేఖనములలో ఏ దేవాలయములు లేక గుడారములను గురించి తెలియచేయబడెను?

దేవాలయములు మరియు గుడారములకు సంబంధించిన అన్వయములను కనుగొనుటకు లేఖనపు విషయసూచికలను పునర్విమర్శనము చేయుటకు తరగతి సభ్యులను ఆహ్వానించుము. తరగతి సభ్యుల సమాధానములను బోర్డుపై జాబితా చేయుటకు మీరు కోరవచ్చు. తరగతి సభ్యులు క్రింది లేఖనములను కూడా పునర్విమర్శనము చేయుటకు మీరు కోరవచ్చు:

మోషే యొక్క గుడారము: నిర్గమకాండము 40:1–2, 34–38

సొలొమోను యొక్క దేవాలయము: దిన వృత్తాంతములు రెండవ గ్రంథము 3:1–2; 5:1

హేరోదు యొక్క దేవాలయము: మత్తయి 21: 12–15

నీఫైయుల దేవాలయములు: 2 నీఫై 5: 16; మోషైయ1:18; 3 నీఫై 11: 1

విశ్వాస భ్రష్టత్వము కారణముగా ఈ దేవాలయముల యొక్క అసలైన ఉద్దేశములను జనులు క్రమముగా మరచిపోయిరి మరియు అవన్నియు నాశనము చేయబడెనని వివరించుము. మన జీవితముల లోనికి గొప్ప ఆశీర్వాదములను తెచ్చుచూ దేవాలయపు కార్యము దాని సంపూర్ణత్వములో మన రోజులలో ప్రవక్త జోసఫ్ స్మిత్ ద్వారా పునరుద్ధరించబడెను.

ఎల్డరు బ్రూస్ ఆర్. మెఖాంకి చెప్పెను: " దేవాలయముల యొక్క ప్రేరేపించబడిన నిర్మాణము మరియు సరియైన ఉపయోగము అనునది ప్రభువు యొక్క కార్యము యొక్క దైవత్వమునకు గల గొప్ప సాక్ష్యములలో ఒకటి.... అక్కడి కార్యములను నిర్వహించు వారిపై బయల్పాటు యొక్క ఆత్మ నిలిచియున్నట్టి దేవాలయములు ఎక్కడైతే ఉన్నవో, అక్కడ ప్రభువు యొక్క జనులు కనుగొనబడెదరు; ఎక్కడైతే ఇవి ఉండవో, అక్కడ సంఘము మరియు రాజ్యము మరియు పరలోకము యొక్క సత్యము ఉండవు" (*Mormon Doctrine,* 2nd ed. [1966], 781).

## దేవాలయము నందు యోగ్యత గలిగి హాజరగు వారికి గొప్ప ఆశీర్వాదములు వాగ్దానము చేయబడెను

దేవాలయము లేక ప్రభువు యొక్క గృహము అనునది మహోన్నత రాజ్యములో ఉన్నత స్థితి కొరకు సిద్ధపడుటకై మనము వెళ్ళు స్థలము. అక్కడ మనము పరలోకపు తండ్రి మరియు యేసుక్రీస్తు గురించి ఎక్కువగా నేర్చుకొనెదము. మనము వారితో నిబంధనలను చేసెదము మరియు వారు మనకు అద్భుతమైన ఆశీర్వాదములను వాగ్దానము చేసెదరు.

దేవాలయమునకు హాజరయి మరియు అక్కడ చేసిన నిబంధనలకు యోగ్యులుగా జీవించిన వారికి వచ్చు కొన్ని ఆశీర్వాదములను సిద్ధాంతము మరియు నిబంధనలులో ప్రభువు వివరించెను. ఈ ఆశీర్వాదములలో కొన్ని 109వ అధ్యాయములో వివరించబడినవి, అవి కర్ట్‌లాండ్ దేవాలయము యొక్క సమర్పణ వద్ద చేయబడిన ప్రార్థన. ఈ ప్రార్థన యొక్క పదములు బయల్పాటు ద్వారా జోసఫ్ స్మిత్‌కు ఇవ్వబడెను.

"వ్యక్తిగతముగా, కుటుంబములుగా మరియు ఆయన పరిశుద్ధ దేవాలయములలో ఉపయోగించుటకు ప్రభువు మనకిచ్చిన యాజకత్వపు శక్తి వలన జనులుగా మనము ఇంకను ఆ ప్రార్థనలో చెప్పబడిన ఆశీర్వాదములను పొందుచున్నామని" అధ్యక్షులు హోవార్డ్ డబ్ల్యు. హంటర్‌చెప్పెను ("The Great Symbol of Our Membership," *Ensign,* Oct. 1994, 4).

తరువాత అధ్యక్షులు హంటర్ 109వ అధ్యాయము నుండి కొన్ని వచనాలను ఉదహరించిరి. ఈ వచనాలను చదువమని తరగతి సభ్యులను అడుగుము: సిద్ధాంతము మరియు నిబంధనలు 109: 10–12, 22–23, 59, 67, 72, 75. ప్రభువుచేత తెలియచేయబడిన ఆశీర్వాదముల కొరకు చూడమని వారిని అడుగుము.

చదివిన తరువాత, వారు గుర్తించిన ఆశీర్వాదములను జాబితా చేయమని తరగతి సభ్యులను అడుగుము. వ్యాఖ్యానములను బోర్డుపై వ్రాయుము. చెప్పబడిన ఆశీర్వాదములు క్రింది వాటిని కలిగియుండవచ్చు:

1. ప్రభువు యొక్క మహిమ ఆయన జనులపై ఉండును.
2. ప్రభువు యొక్క సేవకులు దేవాలయమును ప్రభువు యొక్క శక్తి, నామము మరియు మహిమతో విడిచిపెట్టెదరు మరియు దేవదూతలు వాటిపై అధికారమును కలిగియుందురు.
3. ప్రభువు యొక్క సేవకులు సువార్త యొక్క సత్యమును దేవాలయము నుండి భూమి యొక్క అంచులకు తీసుకువెళ్ళెదరు.
4. ప్రభువు యొక్క జనులు సమకూడునట్లు స్టేకులు ఏర్పాటు చేయబడును.
5. చెల్లాచెదురైన ఇశ్రాయేలు వారందరు సత్యమును నేర్చుకొనెదరు మరియు సంతోషించెదరు.
6. పరిశుద్ధుల యొక్క కుటుంబములు మరియు వారి యొక్క రోగులు మరియు బాధింపబడిన వారందరు ప్రభువు యెదుట జ్ఞాపకముంచుకొనబడెదరు.

7. ప్రభువు యొక్క రాజ్యము భూమినంతటిని నింపును.
8. ప్రభువు యొక్క సేవకులు ఒకనాడు ప్రభువును కలుసుకొనుటకు పట్టుకొనబడెదరు మరియు ఎప్పటికినీ ఆయనతో నుండెదరు.

• యోగ్యత గలిగి దేవాలయమునకు హాజరయి మరియు తమ నిబంధనలను గౌరవించు వారికి వాగ్దానము చేయబడిన ఈ అద్భుతమైన ఆశీర్వాదముల గురించి మీరు ఆలోచించినపుడు మీరు ఎట్లు భావించెదరు?

అధ్యక్షులు హోవార్డ్ డబ్ల్యు. హంటర్ చెప్పెను: " అటువంటి ప్రేరేపితమైన మరియు అద్భుతమైన వాగ్దానములను జనులు ఎన్నడూ కలిగియుండలేదా! ఆయనను అనుసరించు వారు తమనుతాము ఆయన మాదిరి వైపు మరియు ఆయన దేవాలయముల వైపు గురి పెట్టుకోవలెనని ప్రభువు కోరుటలో ఆశ్చర్యము లేదు" (ఎన్‌సైన్, అక్టోబరు 1994, 5).

"అవును, మరియు (నా గృహము నందు) నా ప్రత్యక్షత ఉండును, ఎందుకనగా నేను అందులోనికి వచ్చెదను మరియు అందులోనికి వచ్చు హృదయమందు స్వచ్ఛత గల వారందరు దేవుని చూచెదరు" (సి మరియు ని 97: 16).

సిద్ధాంతము మరియు నిబంధనలు 97 లో ప్రభువు దేవాలయములకు సంబంధించిన వాగ్దానములను కూడా చేసెను. సిద్ధాంతము మరియు నిబంధనలు 97: 15–21 చదువమని తరగతి సభ్యులను అడుగుము.

. ప్రభువు యొక్క దేవాలయములలో ఆయన ఆశీర్వాదముల కొరకు అర్హత కలిగియుండుట కు ప్రభువు యొక్క జనులు ఏమి చేయవలెను అనుదానిని గూర్చి 15–17 వచనములు ఏమి బోధించును? (హృదయమందు శుద్ధులుగా నుండుము మరియు దేవాలయముల లోనికిఎటువంటి అశుద్ధమయిన దానిని అనుమతించకుము.)

హృదయమందు శుద్ధికలవారు సీయోను అని పిలువబడెదరని వివరించుము. యోగ్యత గలిగి దేవాలయమునకు హాజరగుట మరియు హృదయమందు స్వచ్ఛముగా నుండుటకు ప్రయత్నించుట మరియు పాపముచే చెడిపోకుండుట ద్వారా సీయోనును నిర్మించుటకు మనము సహాయపడగలమని 15–21 వచనములు బోధించును.

• సీయోను అని పిలువబడుటకు యోగ్యత గల జనులకు ఈ వచనములలో వాగ్దానము చేయబడిన ఆశీర్వాదము లేవి?

సీయోను అను పేరు గల ఒక పట్టణము ప్రాచీన కాలములో ఉండెనని వివరించుము. ఈ పట్టణము ప్రవక్త హానోకు మరియు ఆయన జనులచేత నిర్మించబడెను. దాని జనుల యొక్క నీతియుక్తత కారణముగా అది పరలోకమునకు తీసుకొనిపోబడెను (సి మరియు ని 38: 4;మోషే 7: 18–21, 69 చూడుము).

కడవరి దినములలో కూడా సీయోను ఉండును. పదవ విశ్వాస ప్రమాణములో, సీయోను అను పేరు గల ఒక పట్టణము అమెరికా ఖండముపై నిర్మించబడునని ప్రభువు వాగ్దానము చేయును. ఈ విశ్వాస ప్రమాణమును చదువమని తరగతి సభ్యులను అడుగుము. ఇశ్రాయేలు యొక్క చెల్లాచెదురైన జనులు ఈ గొప్ప పట్టణమునకు సమకూడెదరని వివరించుము (సి మరియు ని 103: 11–13 చూడుము).

నేడు, సంఘము యొక్క సభ్యులు ప్రపంచములో ఎక్కడ నివసించుచున్నను పరిశుద్ధ దేవాలయమునకు హాజరగుటకు యోగ్యులగుటకు మరియు సీయోనును నిర్మించుటకు వారు సలహా ఇవ్వబడిరి. మనము మన గృహములను దేవాలయముల వలె—శుద్ధత, ప్రేమ మరియు వ్యక్తిగత బయల్పాటు యొక్క స్థలముల వలె చేయవలెను.

• హృదయమందు అధిక శుద్ధులగుటకు మనము ఏమి చేయగలము?

• హృదయమందు శుద్ధులుగా నిలుచుటను కొన్నిసార్లు ప్రపంచము కష్టతరము చేయు విధానములు ఏవి?

• హృదయమందు శుద్ధులుగా అగుటకు మీ కుటుంబమునకు, శాఖకు లేక వార్డుకు మీరు ఏ విధముగా సహాయపడగలరు?

దేవాలయపు నిబంధనలను చేసి మరియు పాటించి మరియు తమ జీవితాంతము హృదయమందు శుద్ధులుగా అగుటకు ప్రయత్నించు వారు సీయోనును నిర్మించుటకు సహాయపడ గలవారని వివరించుము.

### ముగింపు

యోగ్యత గలిగి దేవాలయమునకు హాజరగు వారు సీయోను లోనున్న వ్యక్తులు కలిగియున్నటువంటి స్వభావము లన్నింటిని కలిగియుండు జనుల వలె కాగల ఆశీర్వాదములతో పాటు ప్రభువు నుండి గొప్ప ఆశీర్వాదములను పొందెదరని సాక్ష్యము నిమ్ము. ఈ ఆశీర్వాదముల కొరకు యోగ్యులగుటకు మరియు హృదయమందు శుద్ధులుగా అగుటకు మనము చేయ గలిగినదంతయు మనము తప్పక చేయవలెను.

"దేవాలయములు నిత్య నిబంధనల కొరకైనవి" అను వీడియో సమర్పణను చూపవలెనని మీరు కోరవచ్చు.

ముగింపు ప్రార్థన చేయుటకు ఒకరిని ఆహ్వానించుము.

# 4 దేవాలయపు విధులు మరియు నిబంధనలను పొందుట

"అక్కడున్న విధులు మరియు యాజకత్వము యొక్క అధికారము లేకుండా దైవత్వము యొక్క శక్తి నరమానవులకు ప్రత్యక్షపరచబడదు" (సి మరియు ని 84: 21).

## ఉద్దేశము

దేవాలయపు విధులు మరియు నిబంధనల యొక్క ప్రాముఖ్యతను తరగతి సభ్యులు గ్రహించుటకు సహాయపడుట

## సిద్ధపాటు

1. మీ ప్రాంతములో లభ్యమైన యెడల, TogetherForever(53411) వీడియో సమర్పణను చూపవలెనని మీరు కోరవచ్చు. ఈ సమర్పణ దాదాపు 27 నిముషాల నిడివి గలది.

## పాఠ్య సమర్పణ

ప్రారంభపు ప్రార్థన చేయుటకు ఒకరిని ఆహ్వానించుము.

వారికి ఏమైనా సందేహాలు ఉన్నాయేమోనని తరగతి సభ్యులను అడుగుము. మీ సామర్థ్యమునకు తగినట్లుగా మరియు ప్రభువు యొక్క ఆత్మచేత నడిపించబడినట్లుగా అన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చుటకు తగినంత సమయమును తీసుకొనుము. దేవాలయపు కార్యమును గురించి కొన్ని విషయాలు దేవాలయము వెలుపల చర్చించరాదని జ్ఞాపకముంచుకొనుము.

### దేవాలయము నందు మనము విధులను పొందెదము మరియు నిబంధనలను చేయుదము

దేవుని సన్నిధికి తిరిగి వెళ్ళుటకు మనకు సాధ్యము చేయు విధులను మనము దేవాలయము నందు పొందెదమని వివరించుము. సువార్త యొక్క నియమములను జీవించుటకు కూడా మనము నిబంధనలను చేసెదము. క్రింది మూలవస్తువు మామూలుగా విధులు మరియు నిబంధనల గురించి మరియు ప్రత్యేకించి దేవాలయపు విధులు మరియు నిబంధనల గురించి సమాచారమును ఇచ్చును.

### విధులు

విధి అనునది ఆత్మీయ అర్థము మరియు ఆత్మీయ ప్రభావము కలిగియున్న ఒక పరిశుద్ధ కార్యమని వివరించుము.

సంఘము లోని విధులలో కొన్నింటిని పేర్కొనుమని తరగతి సభ్యులను అడుగుము. (నామకరణము మరియు పిల్లలను దీవించుట, బాప్తీస్మము, నిర్ధారణ, సంస్కారము, యాజకత్వమునకు నియమించబడుట మరియు దేవాలయపు విధులను వారు చెప్పవచ్చు.)

యాజకత్వము యొక్క అధికారముచేత నిర్వహించబడిన విధులు మన ఉన్నత స్థితికి అవసరమని వివరించుము. ఈ విధుల ద్వారానే మనము మన జీవితములో దేవుని యొక్క శక్తిని పొందెదము.

సిద్ధాంతము మరియు నిబంధనలు 84: 19–21 ను చదువమని తరగతి సభ్యులను అడుగుము.

- మన జీవితములలో దైవత్వము యొక్క శక్తి ప్రత్యక్షపరచబడుటకు ఏది అవసరము? (మెల్కీసెదకు యాజకత్వము యొక్క విధులు. ఈ వచనములలో చెప్పబడిన "అత్యున్నత యాజకత్వము" మెల్కీసెదకు యాజకత్వము.)

తరగతి సభ్యులు పరిశుద్ధ దేవాలయము నందు ప్రవేశించుటకు సిద్ధపడుట లోని 29వ పేజీ త్రిప్పేలా చేయుము. క్రింది వ్యాఖ్యానమును బిగ్గరగా చదువమని ఒక తరగతి సభ్యుడిని అడుగుము:

"సంఘము యొక్క సభ్యులుగా మనకు విధులు ఎంత ముఖ్యమైనవి?

"దేవాలయపు విధులు లేకుండా మీరు సంతోషముగా ఉండగలరా, అవి లేకుండా మీరు విమోచింపబడగలరా, మీరు ఉన్నత స్థితికి చేరుకోగలరా? సమాధానము: అవి కోరదగిన వాటి కంటే ఎక్కువైనవి లేక అవసరమయిన వాటి కంటే ఎక్కువైనవి. ఆవశ్యకమైన దాని కంటే కూడా ఎక్కువైనవి. అవి మనలో ప్రతి ఒక్కరికి అతి ప్రధానమైనవి."

"భూమిపై నున్న దేవుని యొక్క రాజ్యము యొక్క వృద్ధికి— మనమంతయు మరియు మనకు కలిగియున్నదంతయు— సమయము మరియు డబ్బు మరియు తలాంతుల రూపములో మన వనరులను ఇచ్చుటకు మనము నిబంధన చేసెదము" (పరిశుద్ధ దేవాలయము నందు ప్రవేశించుటకు సిద్ధపడుట, 35).

## నిబంధనలు

నిబంధన అనునది దేవునికి మరియు ఒక వ్యక్తి లేక ఒక జన సమూహమునకు మధ్య పరిశుద్ధ ఒప్పందమని వివరించుము. దేవుడు ప్రత్యేక షరతులనుంచును మరియు మనము ఆ షరతులకు లోబడియున్న యెడల మనలను దీవించెదనని ఆయన వాగ్దానము చేయును. నిబంధనలను పాటించకుండుటను మనము ఎన్నుకొనినప్పుడు, మనము ఆశీర్వాదములను పొందలేము మరియు కొన్ని సందర్భాలలో మన అతిక్రమమునకు ఫలితముగా మనము శిక్ష ననుభవించెదము. యాజకత్వము యొక్క రక్షణ విధులు ఎల్లప్పుడూ నిబంధనల ననుసరించి ఉండును.

- మీ జీవితములలో ఇప్పటి వరకు ప్రభువుతో మీరు ఏ నిబంధనలు చేసితిరి? (తరగతి సభ్యులు బాప్తిస్మము యొక్క నిబంధనను చెప్పవచ్చు, అది మనము సంస్కారమును తీసుకున్న ప్రతి సారి పునఃప్రారంభించబడును.)
- మనము బాప్తిస్మము పొందినపుడు మనము ఏ నిబంధనలను చేసెదము? (మోషైయ 18: 8–10; సి మరియు ని 20: 37.)

మనము దేవునితో నిబంధనలను చేసినపుడు, దేవుని సేవించుటకు మన కోరికను మరియు మనము అడుగబడిన వాటన్నింటి కొరకు లోబడియుండుటకు మన సంసిద్ధతను మనము వ్యక్త పరచెదమని వివరించుము. బదులుగా, దేవుడు మనకు అనేక అద్భుతమైన ఆశీర్వాదములను వాగ్దానము చేయును. నిత్య జీవితము వైపు ముందుకు సాగుటకు మనము తప్పకనిబంధనలను చేయవలెను మరియు పాటించవలెను.

## దేవాలయపు విధులు మరియు నిబంధనలు

దేవాలయపు విధులు జీవించియున్న మరియు మరణించిన వారిరువురి కొరకు ఎండోమెంటు మరియు ముద్రణలను (దేవాలయపు వివాహము మరియు పిల్లలతో తల్లిదండ్రుల యొక్క ముద్రణ) కలిగియుండునని వివరించుము. ఇతర యాజకత్వపు విధుల వలె దేవాలయములలో, మరణించిన వారి కొరకు బాప్తిస్మము యొక్క విధి నిర్వహించబడును. దేవాలయపు విధులలో, మనలను మనము దేవునికి ఇచ్చివేయుదమని మరియు భూమిపై ఆయన రాజ్య మును నిర్మించుటకు సహాయపడెదమని మనము పవిత్రమైన నిబంధనలను చేసెదము.

ఎండోమెంటులో మనము చేయు నిబంధనల గురించి ఎల్డర్ జేమ్స్ ఇ. టాల్‌మేజ్ చెప్పెను:

"ఎండోమెంటు యొక్క విధులు వ్యక్తికి సంబంధించి నిర్దిష్టమైన బాధ్యతలను కలిగియుండును, అవి ఖచ్చితమైన నీతి మరియు పవిత్రత యొక్క చట్టమును పాటించుటకు, దాతృత్వము కలిగియుండుటకు, దయ, సహనము మరియు శుద్ధి కలిగియుండుటకు; సత్యము యొక్క విస్తరణ మరియు వంశము యొక్క ఉద్ధరణ కొరకు తలాంతులను మరియు ఆస్తులను సమర్పించుటకు; సత్యము కొరకు సమర్పణను నిర్వహించుటకు; మరియు భూమి తన రాజు—ప్రభువైన యేసుక్రీస్తును పొందుటకు సిద్ధపరచబడునట్లు గొప్ప సిద్ధపాటుకు తన వంతును ఇచ్చుటకు ఉన్న ప్రతి మార్గమును వెదకుటకు వాగ్దానము మరియు నిబంధన చేయుట వంటివి. ప్రతీ నిబంధనను చేయుట మరియు ప్రతీ బాధ్యతను తీసుకొనుటతో పాటు షరతులను విశ్వాసపూరితముగా పాటించుటపై ఆధారపడి వాగ్దానము చేయబడిన ఒక ఆశీర్వాదము నిశ్చయించబడినది" (The House of the Lord, rev. ed. [1976], 84).

వాటిని బోర్డుపై వ్రాయుట ద్వారా ఇప్పుడు వివరించిన నిబంధనలను పునర్వీక్షించుటకు మీరు కోరవచ్చు. మనము నీతిగా మరియు శుద్ధులుగా ఉండుటకు నిబంధనలు చేసెదమని మరియు ప్రభువు యొక్క రాజ్యమును

నిర్మించుటకు మనకు కలిగినదంతయు ఇచ్చుటకు కూడా మనము నిబంధనలు చేసెదమని వివరించుము. క్రింది వ్యాఖ్యానమును చదువుము:

"మనము ఒక నిబంధన జనులము. భూమిపై నున్న దేవుని యొక్క రాజ్యము యొక్క వృద్ధికి—మనమంతయు మరియు మనము కలిగియున్నదంతయు—సమయము మరియు డబ్బు మరియు తలాంతుల రూపములో మన వనరులను ఇచ్చుటకు మనము నిబంధన చేసెదము"(పరిశుద్ధ దేవాలయము నందు ప్రవేశించుటకు సిద్ధపడుట, 35).

• దేవుని యొక్క రాజ్యము కొరకు "మనమంతయు మరియు మనము కలిగియున్నదంతయు" మనము ఏ విధాలుగా ఇవ్వగలము?

• ప్రభువు యొక్క రాజ్యము కొరకు తాము కలిగియున్నదంతయు ఇచ్చివేయుట నుండి సభ్యులను కొన్నిసార్లు ఏది ఆటంకపరచును?

మీరు దేవాలయపు నిబంధనలను చేసి మరియు పాటించినందు వలన మీ జీవితము లోనికి వచ్చిన ఆశీర్వాదముల గురించి మీ సాక్ష్యమును పంచుకొనుటకు మీరు కోరవచ్చు. లేక ఎండోమెంటు పొందిన మరొక వ్యక్తిని అతని లేక ఆమె సాక్ష్యమును పంచుటకు మీరు అడుగవచ్చు.

### దేవాలయములో మనము చేయు నిబంధనలకు మనము తప్పక విశ్వాసులుగా ఉండవలెను

"ఎవనికి ఎక్కువగా ఇయ్యబడెనో వాని వద్ద ఎక్కువగా తీయజూతురు", అని ప్రభువు చెప్పెనని వివరించుము (లూకా 12: 48).

• దేవాలయములో మనము చేయు నిబంధనలకు ఈ వచనము ఏ విధముగా వర్తించునని మీరు అనుకొనుచున్నారు?

పభువు తన పిల్లలు ఈ జీవితము యొక్క ఉద్దేశములను గ్రహించగలుగునట్లు మరియు నిత్య జీవితము యొక్క మహిమకరమైన అవకాశముల కొరకు సిద్ధముగా ఉండునట్లు దేవాలయపు విధులు మరియు నిబంధనలను ఏర్పరచెనని వివరించుము. మనము ఈ ఆశీర్వాదములను పొందినపుడు, పెరిగిన మన జ్ఞానము మరియు అవకాశములకు యోగ్యులుగా జీవించుటకు మనము జవాబుదారులమగుదుము. దేవాలయములో చేయబడిన నిబంధనలకు మనము తప్పక విశ్వాసముగా ఉండవలెనని వివరించుము.

• దేవాలయములో మనము చేయు నిబంధనలకు విశ్వాసులుగా నుండుట ఎందుకంత ముఖ్యమైనది?

సిద్ధాంతము మరియు నిబంధనలు 82: 10 చదువమని తరగతి సభ్యులను అడుగుము.

అధ్యక్షులు జోసఫ్ ఫీల్డింగ్ స్మిత్ చెప్పెను: "మీరు నిబంధనలను పాటించనంత వరకు ప్రభువు కట్టుబడియుండరు అని నేను మీకు చెప్పుచున్నాను. ప్రభువు తన నిబంధనను ఎన్నడూ అతి క్రమించరు. మనలో ఒకరితో ఆయన నిబంధనను చేసినపుడు, ఆయన దానిని అతిక్రమించరు. అది అతిక్రమించబడుచున్న యెడల, మనము దానిని అతిక్రమించెదము. కాని అది అతి క్రమించబడినపుడు, మనకు ఆశీర్వాదమును ఇచ్చుటకు ఆయన ఎటువంటి బాధ్యతను కలిగి లేరు మరియు మనము దానిని పొందలేము" (*Doctrines of Salvation*, comp. Bruce R. McConkie, 3 vols. [1954–56], 2:256–57).

### మన నిబంధనలకు విశ్వాసముగా నుండుట సమాధానము మరియు రక్షణను తెచ్చును

దేవాలయము బాధాకరమైన ప్రపంచములో సమాధానము మరియు రక్షణ యొక్క ఒక ఆశ్రయమని వివరించుము. మనము దేవాలయమునకు క్రమముగా హాజరగుచు మరియు మన నిబంధనలకు విశ్వాసముగా ఉన్నప్పుడు, మనము మన జీవితములలో సమాధానము, రక్షణ మరియు నడిపింపును కనుగొనెదము.

"మనము మన నిబంధనలను పాటించిన యెడల, నిబంధనలు మనలను ఆత్మీయముగా సురక్షితముగా ఉంచును" అని ఎల్డరు నీల్ ఎ. మాక్స్‌వెల్ చెప్పెను (in Conference Report, Apr. 1987, 87; or Ensign, May 1987, 71).

• ఇప్పటి వరకు మీరు చేసిన నిబంధనలు మిమ్ములను ఆత్మీయముగా సురక్షితముగా ఉంచుటకు ఏ విధాలుగా సహాయపడినవి?

పరలోకపు తండ్రి మరియు యేసుక్రీస్తు యొక్క సన్నిధికి తిరిగి వెళ్ళుటకు యోగ్యులుగా జీవించెదమని మనము దేవాలయములో నిబంధన చేసెదమని చెప్పుము. కొన్నిసార్లు మన దైనందిన సమస్యల మధ్య ఆ విధముగా జీవించుట సాధ్యమా అని మనము ఆశ్చర్యపోవుదము.

1నీఫై 17: 3, 13 చదువమని తరగతి సభ్యులను అడుగుము.

"నేను చెప్పినది మీరు చేసినపుడు ప్రభువైన నేను కట్టుబడియున్నాను; కాని నేను చెప్పినది మీరు చేయని యెడల, మీకు వాగ్దానము లేదు" (సి మరియు ని 82: 10).

• మనము ఆయన వద్దకు తిరిగి వెళ్ళుటకు ప్రయత్నించినపుడు ప్రభువు ఏ విధముగా సహాయపడెదరు అనుదాని గురించి ఈ లేఖనములు ఏమి బోధించును? మీ జీవితములో ఈ లేఖనములు నెరవేర్చబడినవని మీరు ఏ విధముగా చూచిరి?

ఎల్డరు బాయిడ్ కె. పాకర్ చెప్పెను: "మీరు దేవాలయమునకు వచ్చి మరియు మీ ఎండోమెంటును పొందినపుడు మరియు బలిపీఠము వద్ద మోకాళ్ళూని మరియు ముద్రించబడినపుడు, మీరు ఒక సామాన్య జీవితమును జీవించవచ్చు మరియు ఒక సామాన్యమైన ఆత్మ కావచ్చు—శోధనలకు వ్యతిరేకముగా శ్రమించుచు, ఓడిపోవుచు మరియు పశ్చాత్తాపపడుచు మరియు మరలా ఓడిపోవుచు మరియు పశ్చాత్తాపపడుచుండవచ్చు, కాని మీ నిబంధనలను పాటించుటకు ఎల్లప్పుడూ తీర్మానించుకొని ఉన్నప్పుడు..... అప్పుడు మీరు ఆశీర్వాదమును పొందు దినము వచ్చును: 'భళా, నమ్మకమైన మంచి దాసుడా, నీవు ఈ కొంచెములో నమ్మకముగా ఉంటివి, నిన్ను అనేకమైన వాటి మీద నియమించెదను, నీ యజమానుని సంతోషములో పాలు పొందుము' (మత్తయి 25: 21)" (Let Not Your Heart Be Troubled [1991], 257).

"దేవాలయపు ఆరాధన యొక్క వ్యక్తిగత ఆశీర్వాదము కొరకు, ఆశీర్వదించబడిన మరియు పరిశుద్ధపరచబడిన దేవాలయములో ఇవ్వబడు పరిశుద్ధత మరియు రక్షణ కొరకు తరచు దేవాలయమునకు వెళ్ళమని అధ్యక్షులు హోవార్డ్ డబ్ల్యు. హంటర్ మనలను ఆహ్వానించిరి. దేవాలయము అందమైన ప్రదేశము, అది బయల్పాటు యొక్క స్థలము, అది సమాధానము యొక్క స్థలము. అది ప్రభువు యొక్క గృహము. అది ప్రభువునకు పరిశుద్ధమైనది. అది మనకును పరిశుద్ధము కావలెను" (quoted in Jay M. Todd, "President Howard W. Hunter," Ensign, July 1994, 5).

## ముగింపు

దేవాలయపు విధులను పొందుట మరియు పరలోకపు తండ్రితో నిబంధనలు చేయుట యొక్క ఆశీర్వాదముల గురించి తమ భావాలను పంచుమని తరగతి సభ్యులను అడుగుము.

సమయము అనుమతించి మరియు TogetherForever వీడియో సమర్పణ మీ ప్రాంతములో లభ్యమైన యెడల, ఆ సమర్పణను చూపుటకు మీరు కోరవచ్చు.

"MoreHolinessGiveMe" పాటను తరగతి సభ్యులను పాడమని మీరు కోరవచ్చు. దేవాలయపు విధులను పొందుట యొక్క ఆశీర్వాదములను మరియు పరలోకపు తండ్రితో నిబంధనల లోనికి ప్రవేశించుట యొక్క ప్రత్యేకాధికారమును గురించి సాక్ష్యమునిమ్ము.

ముగింపు ప్రార్థన చేయుటకు ఒకరిని ఆహ్వానించుము.

# 5 చిహ్నముల ద్వారా ప్రభువు నుండి నేర్చుకొనుటి

"నేను నరుల యొక్క సంతానమునకు ఆజ్ఞ వెంబడి ఆజ్ఞ, సూత్రము వెంబడి సూత్రము, ఇచ్చట కొంత అచ్చట కొంత ఇచ్చెదను మరియు నా సూక్తులను ఆలకించు వారు మరియు నా సలహాకు చెవి యొగ్గు వారు ధన్యులు" (2 నీఫై 28: 30).

## ఉద్దేశము

దేవాలయములో చిహ్నముల యొక్క ఉపయోగమును గ్రహించి మరియు అభినందించుటకు తరగతి సభ్యులకు సహాయపడుట.

## సిద్ధపాటు

1. మీ దేశము యొక్క ఒక జెండా లేక మీ దేశపు జెండా యొక్క ఒక చిత్రమును తెమ్ము.
2. దేవాలయపు వస్త్రముల గురించి ఒక ప్రశ్నకు సహోదరులలో ఒకరు ఏ విధముగా సమాధానమిచ్చిరో అను వృత్తాంతమును సంక్షిప్తపరచమని ఒక తరగతి సభ్యుని అడుగుము. వృత్తాంతము పరిశుద్ధ దేవాలయము నందు ప్రవేశించుటకు సిద్ధపడుట యొక్క పేజీలు 20–21 మరియు 23 లలో కనుగొనబడును.

బోధకునికి సూచన: దేవాలయపు విధులు మరియు నిబంధనలు పరిశుద్ధమైనవి మరియు వాటి గురించి చర్చ ప్రాథమికముగా దేవాలయము లోపల వరకే పరిమితము. కావున, తరగతి చర్చ ఈ పుస్తకములో ఇవ్వబడిన వివరణల వరకే పరిమితము కావలెను.


## పాఠ్య సమర్పణ

ప్రారంభపు ప్రార్థన చేయుటకు ఒకరిని ఆహ్వానించుము.

వారికి ఏమైనా సందేహాలు ఉన్నాయేమోనని తరగతి సభ్యులను అడుగుము. మీ సామర్థ్యమునకు తగినట్లుగా మరియు ప్రభువు యొక్క ఆత్మచేత నడిపించబడినట్లుగా అన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చుటకు తగినంత సమయమును తీసుకొనుము. దేవాలయపు కార్యమును గురించి కొన్ని విషయాలు దేవాలయము వెలుపల చర్చించరాదని జ్ఞాపకముంచుకొనుము.

## మన అనుదిన జీవితములో చిహ్నములు ముఖ్యమైనవి

మన ప్రతిదిన జీవితములో చిహ్నములు నిరంతరము ఉపయోగించబడునని వివరించుము. క్రింది వాటిని లేక తగిన ఇతర చిహ్నములను బోర్డుపై చిత్రించుము. ప్రతి చిహ్నమునకు అర్థమును వివరించమని తరగతి సభ్యులను అడుగుము.



మీ దేశపు జెండా లేక జెండా యొక్క ఒక చిత్రమును తరగతికి చూపుము మరియు జెండా వారికి ఎంత ముఖ్యమైనదో వివరించుమని వారిని అడుగుము.

- దేశభక్తిని చూపు కొన్ని ఇతర వస్తువులు లేక కొన్ని చర్యలు ఏవి? (ఒక పాట, దుస్తులు, వస్త్రము యొక్క ఒక భాగము, ఒక సెలవు దినము లేక ఒక ఉత్సవము.)

ఇవి దేశభక్తి కొరకు నిలుచు లేక సూచించు చిహ్నములని ప్రత్యేకించి చెప్పుము.

• ప్రేమ మరియు గౌరవము కొరకు గల కొన్ని చిహ్నము లేవి? (ఒక బహుమానము లేక ఒక ఉంగరము, ఒక ముద్దు లేక ఆలింగనము, ఒక హృదయాకారము.)

• చిహ్నములు అందరికీ ఒకే విధమైన సందేశమును అందించునా? ఎందువలన లేక ఎందువలన కాదు?

• మనము చిహ్నములను ఎందుకు ఉపయోగించెదము?

తరగతి సభ్యులను చర్చించనీయుము. వారు క్రింది సూచనల వంటి వాటిని సూచించవచ్చు.

1. చిహ్నములు ముఖ్యమైన విషయాలను జ్ఞాపకముంచుకొనుటకు మనకు సహాయపడగలవు.
2. చిహ్నములు మనకు మరొక విధముగా నేర్చుకొనుట కష్టము కాగలిగిన సాధారణ సత్యములను బోధించగలవు.
3. చిహ్నములు భావాలను సూచించగలవు.
4. నేర్చుకొనుటకు మన వ్యక్తిగత సంసిద్ధతను బట్టి చిహ్నములు భిన్నమైన నియమములను బోధించగలవు.

చిహ్నములు మరలా తిరిగి చెప్పబడినప్పుడు, వాటిని మరింతగా అర్థము చేసుకొనుటను మనము నేర్చుకొనెదమని వివరించుము.

## యేసు క్రీస్తు మరియు ఆయన ప్రవక్తలు చిహ్నములను ఉపయోగించిరి

రక్షకుడు తాను బోధించినపుడు పలుమార్లు చిహ్నములను ఉపయోగించెనని వివరించుము.

• చిహ్నములను ఉపయోగించుట ద్వారా ప్రభువు బోధించిన కొన్ని ఉదాహరణలేవి?

తప్పిపోయిన గొఱ్ఱెపిల్ల (మత్తయి 18: 12–14 చూడుము); ఒక ఆవ గింజ (మత్తయి13:31–32 చూడుము); లేక ఒక గొప్ప వెల గల ముత్యము (మత్తయి 13: 45–46 చూడుము) వంటి వాటిని తరగతి సభ్యులు చెప్పవచ్చు.

• రక్షకుడు తాను బోధించినపుడు చిహ్నములను ఎందుకు ఉపయోగించెనని మీరనుకొనుచున్నారు?

తరగతి సభ్యులను చర్చించనీయుము. తరువాత క్రింది వ్యాఖ్యానమును పునర్విమర్శనము చేయుము:

"ప్రభువు తనకుతాను ఒక గొప్ప బోధకుడు, ఆయన తన శిష్యులకు తన స్వంత బోధనలో నిరంతరము నీతికథల రూపములో బోధించెను, మరొక విధముగా గ్రహించుటకు కష్టమైన విషయాలను చిహ్నరూపములో వర్ణించుటకు మాటలతో చెప్పు విధానమది. తన శిష్యుల యొక్క జీవితముల నుండి తీసుకొనబడిన సాధారణ అనుభవముల గురించి ఆయన మాట్లాడెను మరియు ఆయన కోళ్ళు మరియు కోడి పిల్లలు, పక్షులు, పువ్వులు, నక్కలు, చెట్లు, కన్నపు దొంగలు, దారి దోపిడీదారులు, సూర్యాస్తమయాలు, ధనికులు మరియు బీదవారి గురించి ఆయన చెప్పెను... ఆవ గింజ గురించి, ముత్యము గురించి ఆయన మాట్లాడెను. ఆయనను వినువారికి ఆయన బోధించదలచెను, కావున సాధారణ విషయాలను చిహ్న రూపములో ఆయన మాట్లాడెను. ఈ విషయములలో ఏదియు రహస్యమైనది లేక తెలియనిది కాదు మరియు అవన్నియు చిహ్నరూపమైనవి" (పరిశుద్ధ దేవాలయము నందు ప్రవేశించుటకు సిద్ధపడుట, 8).

యేసుక్రీస్తు మరియు ఆయన ప్రాయశ్చిత్త త్యాగము గురించి బోధించుటకు ప్రవక్తలు మరియు అపోస్తులులు తరచు చిహ్నములను ఉపయోగించిరని వివరించుము. యేసుక్రీస్తు యొక్క ప్రాయశ్చిత్తము సువార్త మరియు మనము పొందు ఆశీర్వాదములన్నింటి యొక్క మూలము. అది రక్షణను సాధ్యము చేయును. కావున, లేఖనములలోని చిహ్నములలో అనేకము రక్షకుడు మరియు ఆయన త్యాగము గురించి మనకు బోధించును.

మోషే 6: 63 చదువమని తరగతి సభ్యులను అడుగుము.

• భూమి పైనున్న ఏ వస్తువులు రక్షకుని గురించి సాక్ష్యమిచ్చును?

ఆల్మా 13: 16 చదువమని తరగతి సభ్యులను అడుగుము.

• యాజకత్వపు విధులు ఏ విధముగా రక్షకుని గురించి సాక్ష్యమిచ్చును?

రక్షకుడు ప్రాయశ్చిత్తము చేయుటకు ముందు, ఆయన నిబంధన జనులు ఆయన ప్రాయశ్చిత్త త్యాగమునకు చిహ్నముగా జంతువులను బలి ఇచ్చిరి (మోషే 5: 4–8 చూడుము) అని చెప్పుము. రక్షకుని యొక్క మరణము మరియు పునరుత్థానముతో ఆ ఆచారము ముగిసెను. "ఒక విరిగిన హృదయము మరియు ఒక నలిగిన ఆత్మను ఒక బలిగా నాకు అర్పించుము" (3 నీఫై 9: 20) అని ఇప్పుడు ప్రభువు మనలను ఆజ్ఞాపించుచున్నారు. మరియు రక్షకుని యొక్క ప్రాయశ్చిత్త త్యాగమును జ్ఞాపకముంచుకొనుటకు యాజకత్వపు విధులు మనకు సహాయము చేయుట కొనసాగించును. ఎల్డరు రస్సెల్ ఎమ్. నెల్సన్ బోధించెను:

"సువార్త యొక్క ముఖ్యమైన విధులు ప్రాయశ్చిత్తమునకు చిహ్నముగా నుండును. ముంచుట ద్వారా బాప్తీస్మము విమోచకుని యొక్క మరణము, భూస్థాపనము మరియు పునరుత్థానమునకు చిహ్నము. సంస్కారమునందు పాలుపంచుకొనుట బాప్తీస్మపు నిబంధనలను పునః ప్రారంభించును మరియు రక్షకుని యొక్క విరిగిన శరీరము మరియు మన కొరకు ఆయన చిందించిన రక్తము గురించి మన జ్ఞాపకశక్తిని కూడా పునఃప్రారంభించును. దేవాలయము యొక్క విధులు ప్రభువుతో పునఃప్రారంభించబడిన మన సంబంధమునకు చిహ్నముగా నుండును మరియు కుటుంబములను ఎప్పటికీ కలిపి ముద్రించును" (in Conference Report, Oct. 1996, 47; or Ensign, Nov. 1996, 35).

## మనము ఆత్మీయముగా మెలకువగా ఉన్న యెడల చిహ్నములు మనకు సత్యమును బోధించును

రక్షకుడు భూమిపై నివసించినప్పుడు, ఆయన ఉపమానములతో ఎందుకు బోధించిరని ఆయన శిష్యులు ఆయనను అడిగిరని వివరించుము. ఉపమానములు అనునవి తరచు చిహ్న రూపమైన భాషను ఉపయోగించి ముఖ్యమైన సత్యములను బోధించు కథలు. రక్షకుడు ఏమిచెప్పెనో నేర్చుకొనుటకు తరగతి సభ్యులు మత్తయి 13: 10–12 చదివేలా చేయుము.

• ఆయన దీనిని చెప్పినప్పుడు రక్షకుని అభిప్రాయమేమిటని మీరనుకొనుచున్నారు?

సత్యమును గ్రహించుటకు ఎవరైతే ఆత్మీయముగా సిద్ధముగా నున్నారో వారికి ప్రభువు దానిని బయలుపరచునని వివరించుము. విశ్వాసము మరియు విధేయతతో సత్యమును పొందు వారు ఎక్కువ సత్యమును పొందుటను కొనసాగించెదరు. ఆత్మీయముగా సిద్ధముగా లేని వారు మరియు సత్యమును పొందుటకు విఫలమైన వారు లేక సందేహపూరిత హృదయముతో దానిని పొందిన వారు క్రమముగా తాము కలిగియున్న సత్యమును కోల్పోవుదురు.

ఆత్మీయముగా సిద్ధముగా నున్న వారు చిహ్నముల యొక్క అర్థము గ్రహించగలుగునట్లు చిహ్నములతో నున్న వృత్తాంతములు సత్యమును చెప్పును. సిద్ధముగా లేని వారు అర్థమును గ్రహించరు.

రక్షకుని కాలములో నున్న కొద్దిమంది జనులు ఆయన ఉపమానముల యొక్క సందేశములను గ్రహించిరి, కాని అనేకులు గ్రహించలేదు. నేడు కూడా అది వాస్తవము. సంఘము యొక్క నీతిగల సభ్యులలో ఆత్మీయ గ్రహింపు యొక్క అనేక స్థాయిలున్నవి.

తరగతి సభ్యులు 2 నీఫై 28: 30 మరియు సిద్ధాంతము మరియు నిబంధనలు 42: 49–50 చదవనియ్యుము.

• దేవుని నుండి మనము సత్యమును ఏ విధముగా నేర్చుకొనెదము అనుదాని గురించి ఈ లేఖనములు ఏమి బోధించును?

సువార్తలో, లేఖనములలో మరియు ప్రత్యేకించి దేవాలయములో ఉపయోగించబడు చిహ్నముల యొక్క అర్థమును మనము గ్రహించగల స్థాయికి మనమందరము ఆత్మీయముగా వృద్ధి చెందుట సాధ్యమని వివరించుము.

## మిక్కిలి పరిశుద్ధమైన చిహ్నరూప బోధనలు దేవాలయము నందు అందుకొనబడును

భూమి పైనున్న మిక్కిలి పరిశుద్ధమైన చిహ్నరూప బోధనలు దేవాలయము నందు అందుకొనబడునని వివరించుము. చిహ్నరూపములో దేవాలయము యొక్క బోధనలు మరియు ఆచార కర్మలు, దేవుని యొక్క

సన్నిధి లోనికి చిహ్నరూప ప్రవేశముతో ముగించుచు మనలను నిత్య జీవితము వైపు, పైకి వెళ్ళు ప్రయాణములో తీసుకువెళ్ళును. ఐహిక ఏర్పాటును వర్ణించు జనులు, ధరించబడిన వస్త్రములు, ఇవ్వబడిన చిహ్నములు మరియు దేవాలయములో చెప్పబడిన సంఘటనలన్నియు చిహ్నరూపమైనవి. అవి గ్రహించబడినప్పుడు, సత్యమును గుర్తించుటకు మరియు ఆత్మీయముగా ఎదుగుటకు ప్రతి వ్యక్తికి అవి సహాయము చేయును.

కొన్ని చిహ్నములు నేరుగా నుండును మరియు అర్థము తక్షణమే స్పష్టముగా నుండును. దేవాలయము దానికదే ఒక చిహ్నము:

"అన్ని వస్తువులు వాటి పోలికను కలిగియున్నవి మరియు అన్ని వస్తువులు నా గురించి సాక్ష్యమిచ్చుటకు సృష్టించబడినవి మరియు తయారు చేయబడినవి, ఐహికమైనవి మరియు ఆత్మీయమైనవి రెండును" (మోషే 6: 63).

"పూర్తి వెలుగుతో ప్రకాశించుచున్న దేవాలయములలో ఒకదానిని రాత్రి వేళలో మీరు చూచిన యెడల, అది ఎంతగా మనస్సున నాటబడు దృశ్యము కాగలదో మీరెరుగుదురు. ప్రభువు యొక్క గృహము, వెలుగుతో చుట్టబడి, అంధకారములో స్థిరముగా నిలిచియుండి, ఇంకను ఆత్మీయ అంధకారము లోనికి క్రుంగి పోవుచున్న ప్రపంచములో కొయ్య వలె నిలిచి యున్న యేసు క్రీస్తు యొక్క సువార్త యొక్క శక్తి మరియు ప్రేరేపణ యొక్క చిహ్నముగా మారును" (పరిశుద్ధ దేవాలయము నందు ప్రవేశించుటకు సిద్ధపడుట, 10).

దేవాలయపు వస్త్రములు కూడా చిహ్నరూపమైనవి. మనము దేవాలయము నందు ప్రవేశించినప్పుడు, మన వస్త్రములను తీసివేసి శుద్ధతకు చిహ్నమైన తెల్లని దేవాలయపు వస్త్రములను ధరించెదము. అధ్యక్షులు జేమ్స్ ఇ. ఫాస్ట్ చెప్పెను:

" 'దేవుడు పక్షపాతి కాడు' (అపొస్తులుల కార్యములు 10: 34.) అను నియమము దేవాలయారాధన యొక్క మూల సూత్రము. దేవాలయము యొక్క పవిత్రమైన గోడల లోపల సమాజములో ఉన్నత స్థానములో నున్న జనులకు, ధనమునకు, హోదా, వంశము లేక విద్యకు ప్రత్యేక స్థానము లేదు. అందరు తెల్లని వస్త్రములు ధరించెదరు. అందరు ఒకే సూచనను పొందెదరు. అందరు ఒకే నిబంధనలు మరియు వాగ్దానములు చేసెదరు. వాటిని పొందుటకు యోగ్యులుగా వారు జీవించిన యెడల, అందరు పరమ శ్రేష్ఠమైన అవే నిత్య ఆశీర్వాదములను పొందెదరు. తమ సృష్టికర్త యెదుట అందరు సమానము" (in Conference Report, Apr. 1997, 23; or Ensign, May 1997, 20).

దేవాలయపు విధులను పొంది మరియు దేవునితో నిబంధనలు చేసిన సభ్యులు మిగిలిన తమ జీవితమంతా ప్రత్యేక వస్త్రములను (లోదుస్తులు) ధరించెదరని వివరించుము. క్రింది వ్యాఖ్యానమును చదువుము:

"వస్త్రము పరిశుద్ధ నిబంధనలను సూచించును. అది వినయమును వృద్ధి చేయును మరియు ధరించిన వారికి ఒక కవచము మరియు రక్షణగా మారును..... శరీరమును కప్పి ఉంచు వస్త్రము (దేవాలయములో చేసిన నిబంధనలు) యొక్క దృష్టి సంబంధమైన మరియు భౌతికమైన జ్ఞాపకార్థము. ధరించిన వారు శోధనను ఎదుర్కొన్నప్పుడు అనేక మంది సంఘ సభ్యులకు వస్త్రము, రక్షణ యొక్క అడ్డుగోడగా ఏర్పడెను. ఇతర విషయముల మధ్య దేవుని యొక్క నియమముల కొరకు మన లోతైన గౌరవమునకు ఇది చిహ్నముగా నుండును — వాటి మధ్యది నీతి నియమము" (పరిశుద్ధ దేవాలయము నందు ప్రవేశించుటకు సిద్ధ పడుట, 20, 23).

సహోదరులలో ఒకరు దేవాలయపు వస్త్రము యొక్క ఉద్దేశమును ఏ విధముగా వర్ణించిరో సంక్షేపముగా చెప్పమని నియమించబడిన తరగతి సభ్యుని అడుగుము (పరిశుద్ధ దేవాలయమునందు ప్రవేశించుటకు సిద్ధపడుట, 20–21, 23 చూడుము).

దేవాలయపు ఆచారము యొక్క దాదాపు ప్రతి దశ చిహ్నరూపమైనదని వివరించుము. దేవాలయపు ఎండోమెంటు యొక్క చిహ్నరూప రీతికి సాధ్యమైనంత వరకు ఆత్మీయముగా మెలకువగా యుండుటకు ప్రతి వ్యక్తి సిద్ధపడవలెనని దీని అర్థము.

- దేవాలయములో ఆత్మీయముగా మెలకువగా యుండుట నుండి ఒక వ్యక్తిని దూరముగా ఉంచగలిగినదేది?

క్రింది విషయాలను తరగతి సభ్యులు చెప్పవచ్చు:

1. ఒక వ్యక్తి యోగ్యత కలిగియుండక పోవచ్చు. మనఃపూర్వకముగా పశ్చాత్తాపపడుటలో విఫలమైన మరియు దేవాలయము కొరకు వినయముగా మరియు ప్రార్థనాపూర్వకముగా సిద్ధపడని వ్యక్తికి చిహ్నములు జీవము లేని వాటిగా మరియు వాటి అర్థము మన గ్రహింపు నుండి దాచిపెట్టబడినట్లుగా అనిపించును.
2. ఒక వ్యక్తికి విశ్వాసము కొదువుగా ఉండవచ్చు. యేసుక్రీస్తు నందు మరియు దేవాలయపు ఆచారమునందు విశ్వాసము లేని వ్యక్తి, దేవాలయపు ఎండోమెంటును అర్థము చేసుకొనుటకు అవసరమైన ప్రేరేపణను పరిశుద్ధాత్మ నుండి పొందలేడు.
3. ఒక వ్యక్తి అతడు లేక ఆమె చిహ్నముల ద్వారా సూచించబడిన శక్తివంతమైన బోధనలను కోల్పోవునంతగా ఆచారముల యొక్క భౌతిక క్రియలపై దృష్టి పెట్టవచ్చు.

- దేవాలయములో ఆత్మీయముగా మెలకువగా యుండుటకు మనము ఎట్లు సిద్ధపడగలము?

### ముగింపు

మొదటిసారి దేవాలయమునకు వెళ్ళువారు అనేక క్రొత్త విషయాలను నేర్చుకొనుటకు మరియు ప్రభువు యొక్క ఆత్మ యొక్క శక్తిని అనుభవించుటకు ఆశించవచ్చునని చెప్పుము. తమ దేవాలయపు అనుభవము కొరకు తమను తాము ఆత్మీయముగా సిద్ధపరచుకొనుటకు తరగతిసభ్యులను ప్రోత్సహించుము. దేవాలయమునకు ఒక్కసారి వెళ్ళినంతనే అక్కడ చూపినవన్నియు అర్థము కాజాలవని వారికి జ్ఞాపకము చేయుము. నేర్చుకొనుటను మరియు తమ ఆత్మీయ భావాలను తిరిగి క్రొత్తవిగా చేసుకొనుటను వారు కొనసాగించగలుగునట్లు వీలైనంత తరచుగా వారు దేవాలయమునకు వెళ్ళవలెను.

ముగింపు ప్రార్థన చేయుటకు ఒకరిని ఆహ్వానించుము.

# 6 పరిశుద్ధ దేవాలయము నందు ప్రవేశించుటకు సిద్ధపడుట

"మరియు ప్రభువు యొక్క నామమున నా జనులు నా కొరకు ఒక గృహమును నిర్మించి మరియు అది అపవిత్రము చేయబడకుండునట్లు అపరిశుభ్రమైనదేదియు దాని లోనికి రాకుండునట్లు చేసిన యెడల, నా మహిమ దానిపై నుండును" (సి మరియు ని 97: 15).

**ఉద్దేశము**

యోగ్యత గలిగి దేవాలయము నందు ప్రవేశించుటకు తరగతి సభ్యులను సిద్ధపరచుట.

**పాఠ్య సమర్పణ**

పారంభపు ప్రార్థన చేయుటకు ఒకరిని ఆహ్వానించుము.

వారికి ఏమైనా సందేహాలు ఉన్నాయేమోనని తరగతి సభ్యులను అడుగుము. మీ సామర్థ్యమునకు తగినట్లుగా మరియు ప్రభువు యొక్క ఆత్మచేత నడిపించబడినట్లుగా అన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చుటకు తగినంత సమయమును తీసుకొనుము. దేవాలయపు కార్యమునుగురించి కొన్ని విషయాలు దేవాలయము వెలుపల చర్చించరాదని జ్ఞాపకముంచుకొనుము.

**ప్రతి వ్యక్తి దేవాలయము కొరకు సిద్ధపడవలెను**

దేవాలయము యొక్క పూర్తి ఆశీర్వాదములను పొందుటకు వారిని నడిపించు పనులను చేయుటకు ప్రతి వ్యక్తి ప్రత్యేకముగా బాధ్యతను కలిగియున్నాడని వివరించుము.

క్రింది ఐదు సూచనలను సంక్షిప్తముగా చర్చించుము. ప్రతి ఒక్కటి మనము దేవాలయము నందు ప్రవేశించుటకు సిద్ధపడియుండవలసిన మార్గమును తెలియచేయును. మీరు చర్చించుచుండగా, ప్రతి విషయమును బోర్డు మీద జాబితా చేయుటకు మీరు కోరవచ్చు.

1. ప్రతి వ్యక్తి యోగ్యత గలిగియుండవలెను.

సిద్ధాంతము మరియు నిబంధనలు 97: 15–17 చదువమని తరగతి సభ్యులను అడుగుము.

• మీరు దేవాలయము నందు ప్రవేశించినపుడు యోగ్యతగా నుండుట యొక్క ప్రాముఖ్యత గురించి గ్రంథము యొక్క ఈ భాగము మీకు ఏమి బోధించును?

అధ్యక్షులు హోవర్డ్ డబ్ల్యు. హంటర్ దీని గురించి ఆలోచించమని మనలను అడిగిరి, "attitudes and righteous behaviors that the Lord pointed us toward in the counsel He gave to the Kirtland Saints through the Prophet Joseph Smith as they were preparing to build a temple."

ఈ సలహా సిద్ధాంతము మరియు నిబంధనలు 88: 119 లో కనుగొనబడును. గ్రంథము యొక్క ఈ భాగమును చదువమని తరగతి సభ్యులను అడుగుము.

అధ్యక్షులు హంటర్‌చేత అడుగబడిన ప్రశ్న గురించి కూడా ఆలోచించమని తరగతి సభ్యులను అడుగుము: "వాస్తవానికి మనలో ప్రతి ఒక్కరు కోరుకున్నది మరియు కావాలని వెదుకుచున్న దానిని ఈ అభిప్రాయాలు మరియు ప్రవర్తనలు ప్రతిఫలింపజేయునా?" ("The Great Symbol of Our Membership," Ensign, Oct. 1994, 2).

2. ప్రతి వ్యక్తి వినయముగా నుండవలెను.

ప్రతి వ్యక్తి వినయముతో, పై నుండి బోధించబడుటకు కోరికతో దేవాలయము నందు ప్రవేశించవలెను.

• దేవాలయములో మనము పరిచర్య చేసి మరియు నేర్చుకొనుచుండగా వినయము ఎందుకంత ముఖ్యమైనది?

తరగతి సభ్యులు సిద్ధాంతము మరియు నిబంధనలు 136: 32–33 చదవనియ్యుము.

• వినయము యొక్క ప్రాముఖ్యత గురించి గ్రంథము యొక్క ఈ భాగము ఏమి బోధించును? మొదటి సారి దేవాలయమునకు హాజరయినప్పుడు ఈ సలహాను మీరు ఏ విధముగా అన్వయించగలరు?

"మిమ్ములను మీరు క్రమపరచుకొనుము; అవసరమైన ప్రతి దాని కొరకు సిద్ధపడుము; మరియు ఒక గృహమును స్థాపించుము, ప్రార్థన యొక్క గృహము, ఉపవాసము యొక్క గృహము, విశ్వాసము యొక్క గృహము, నేర్చుకొను గృహము, మహిమ యొక్క గృహము, క్రమమైన గృహము, దేవుని యొక్క గృహము కూడా" (సి మరియు ని 88: 119).

3. నిత్య జీవితమును సంపాదించుటకు దేవాలయపు విధులు మరియు నిబంధనలను పొందుట ఆవశ్యకమని ప్రతి వ్యక్తి గ్రహించవలెను.

అధ్యక్షులు హేరోల్డ్ బి. లీ చెప్పెను: "దేవుడు మరియు క్రీస్తు నివసించు మహోన్నత రాజ్యము నందు ఉన్నత స్థానమును సంపాదించుటలో మీరు మరియు నేను విఫలము కాకుండునట్లు, మన జీవితాంతము ఒక నడిపింపు మరియు రక్షణ వలె ఈ కడవరి దినములలో వాటిని మనకు బయలుపరచిన ఒక వివేకము గల పరలోకపు తండ్రి చేత దేవాలయపు ఆచారములు ప్రణాళిక చేయబడినవి" ("Enter a Holy Temple," Improvement Era, June 1967, 144).

అధ్యక్షులు జోసఫ్ ఫీల్డింగ్ స్మిత్ చెప్పెను: "అమూల్యమైన ముత్యమును ప్రభువు మనకు కానుకిచ్చెనని మన విశ్వాసము ద్వారా ఈ ఆశీర్వాదములు మనకు అభయమిచ్చును, ఎందుకనగా ఇవి మనము ఈ జీవితములో పొందగల అత్యున్నత ఆశీర్వాదములు. సంఘము యొక్క సభ్యుడగుట అద్భుతమైన విషయము, కానీ ప్రభువు యొక్క గృహములో మీరు నిబంధనలు చేసి మరియు భూమిపై నేడు మరెక్కడా ఇవ్వబడలేనివి మరియు అక్కడ ఇవ్వబడు తాళపు చెవులు మరియు అధికారములను పొందునంత వరకు మీరు ఉన్నత స్థితిని పొందలేరు" (Doctrines of Salvation comp. Bruce R. McConkie, 3 vols. [1954–56], 2:253).

4. దేవాలయపు వస్త్రమును ధరించుట యొక్క ప్రాముఖ్యతను ప్రతి వ్యక్తి గ్రహించవలెను.

దేవాలయపు ఆచారమునందు పాల్గొనిన వారు పరిశుద్ధ యాజకత్వము యొక్క వస్త్రమును ధరించుటకు ప్రత్యేకాధికారమును కలిగియున్నారని వివరించుము. సంఘమునకు ఒక వ్యాఖ్యానములో ప్రధాన అధ్యక్షత్వము చెప్పెను:

"దేవాలయములో వస్త్రముతో ధరింపబడిన సంఘ సభ్యులు దానిని తమ జీవితాంతము ధరించుటకు ఒక నిబంధన చేసిరి. అనగా అది లోదుస్తుల వలె రాత్రి పగలు ధరింపబడునని అర్థము చెప్పబడెను.....

"వస్త్రమును ధరించవలెనని మరియు దానిని తీసివేయుటకు అవకాశములను వెదుకరాదు అనునది మూలసూత్రము.... వస్త్రము తప్పనిసరిగా తీసివేయవలసి వచ్చినప్పుడు,... సాధ్యమైనంత త్వరగా దానిని తిరిగి ధరించవలెను.

"అణకువ మరియు శరీరమును తగిన విధముగా కప్పియుంచుట యొక్క నియమములు నిబంధనలో దృఢముగా చెప్పబడినవి మరియు ధరించదగినటువంటి వస్త్రములను మీరు నిర్ణయించుకొనుటకు అవి సహాయము చేయును. సంఘము యొక్క ఎండోమెంటు పొందిన సభ్యులు ప్రభువుతో వారు చేసిన పరిశుద్ధ నిబంధనల యొక్క జ్ఞాపకార్థము మరియు శోధన మరియు పాపమునకు వ్యతిరేకముగా రక్షణ వలె కూడా వస్త్రమును ధరించెదరు. అది ఏ విధముగా ధరింపబడినది అనునది రక్షకుని అనుసరించుటకు మనస్సులోని ఒప్పగింత యొక్క బాహ్య వైఖరి" (First Presidency letter, 10 Oct. 1988).

5. స్వకీయ మరియు పరిశుద్ధ ఆరాధన కొరకు ప్రతి వ్యక్తి సిద్ధముగా నుండవలెను.

దేవాలయములో, ఆచార కర్మలకు ముందు, జరుగుచుండగా మరియు తరువాత, ఒక వ్యక్తి ధ్యానించుటకు మరియు పరలోకపు తండ్రి మరియు యేసు క్రీస్తుకు దగ్గరగుటకు అవకాశములు గలవు. ప్రతి ఒక్కరు సమాధానములు అవసరమైన ప్రశ్నలను, విశ్రాంతి అవసర మైన భారములను, పరిష్కారము అవసరమైన సమస్యలను ఎదుర్కొనుచున్నారు. ప్రపంచముయొక్క ప్రభావముల నుండి దూరముగా వెళ్ళుటకు మరియు పరలోకపు తండ్రితో మాట్లాడుటకు ఒక ప్రదేశముగా దేవాలయమును అనేకులు గ్రహించిరి. అనేకులు దేవాలయము నందు సమాధానములు, శాంతి మరియు ఆనందమును కనుగొనిరి.

అధ్యక్షులు ఎజ్రా టాఫ్ట్ బెన్‌సన్ చెప్పెను: "దేవాలయములు వ్యక్తిగత బయల్పాటు యొక్క ప్రదేశములు. నేను ఒక సమస్య లేక ఒక కష్టముచే భారము మోపబడినప్పుడు, సమాధానముల కొరకు నా హృదయమందు ఒక ప్రార్థనతో నేను ప్రభువు యొక్క గృహమునకు వెళ్ళితిని. ఈ సమాధానములు విశదముగా మరియు స్పష్టమైన మార్గములలో వచ్చినవి" ("What I Hope You Will Teach Your Children about the Temple," Ensign, Aug. 1985, 8).

దేవాలయమునకు హాజరగు వారు ఆ జనుల తరపున తమ విశ్వాసము మరియు ప్రార్థనలను ఒకటిగా చేయులాగున దేవాలయములో మనము ప్రత్యేక అవసరతలు కలిగియున్న వారి పేర్లను విన్నవించవచ్చునని వివరించుము.

## మొదటిసారి దేవాలయపు దర్శనము కొరకు ప్రత్యేక సిద్ధపాటులు

మొదటిసారి దేవాలయపు దర్శనము కొరకు అవసరమైన సిద్ధపాటులన్నిటిని చేయుటకు మరియు ఈ దర్శనము ఆత్మీయముగా పైకెత్తునట్లు నిశ్చయపరచుటకు క్రింది సమాచారము ప్రతి వ్యక్తికి సహాయపడును. వారి పరిస్థితులకు అన్వయించగల సమాచారమును తరగతి సభ్యులతో చర్చించుము.

1. దేవాలయపు సిఫారసు. దేవాలయపు సిఫారసును కలిగియుండుము. పని చేయుచున్న సిఫారసును కలిగియున్న వారు మాత్రమే ప్రవేశించగలరు కావున, దేవాలయమునకు మీతో పాటు మీ సిఫారసును తప్పక తీసుకువెళ్ళుము. మీరు యోగ్యులుగా జీవించిన యెడల, తరువాతి రెండు సంవత్సరాల కాలములో మీరు కోరుకున్నంత తరచుగా సంఘము యొక్క ఏ దేవాలయము నందైనను ప్రవేశించుటకు ఈ సిఫారసు మిమ్ములను అనుమతించును. మీ దేవాలయపు సిఫారసును పునఃసృష్టించుకొనుటకు మీరు తప్పనిసరిగా మీ బిషప్పరికు యొక్క ఒక సభ్యునిచే లేక మీ శాఖాధ్యక్షునిచే మరియు మీ స్టేకు అధ్యక్షత్వము యొక్క ఒక సభ్యునిచే లేక మిషను అధ్యక్షునిచే మౌఖికము జరుపబడవలెను.

2. దర్శనమును ప్రణాళిక చేయుట మరియు జాబితా చేయుట. ఎండోమెంటును లేక ముద్రణ విధిని పొందుటకు మీరు దేవాలయమునకు వెళ్ళుటకు ముందు, సమయము ఏర్పాటు కొరకు దేవాలయము వారితో మాట్లాడుము. మీరు దేవాలయము వద్దకు ఎప్పుడు చేరుకొనవలెనో, ఎంత సేపు ఉండుటకు మీరు ప్రణాళిక చేయవలెనో మరియు మీరు మీతో పాటు ఏమి తీసుకు వెళ్ళవలెనో కనుగొనుము. అవసరమైన యెడల అనువాదపు సహాయముకొరకు అడుగుము.

3. ప్రయాణపు ప్రణాళికలు. మీరు దేవాలయము నుండి చాలా దూరములో నివసించుచున్నట్లయితే, మీరు క్రింది వాటి గురించి ఆలోచించవలెను:

   • ఒక స్థలము నుండి మరొక స్థలమునకు వెళ్ళుటకు, బస చేయుటకు మరియు భోజనపు ఏర్పాట్లన్నీ ముందుగానే చేసుకొనుము. సాధ్యమైన యెడల, ఒక సమూహముతో ప్రయాణించుట మీకు లాభదాయకము కాగలదు.

   • అవసరమైన యెడల, దేవాలయము ఉన్న దేశము యొక్క కరెన్సీ లోనికి మీ డబ్బును మార్చు కొనుటకు ముందుగానే ఏర్పాట్లు చేసుకొనుము.

   • అన్ని ఖర్చుల కొరకు చెల్లించుటకు తగినంత డబ్బును తీసుకువెళ్ళుము. మీరు అదనపు వస్త్రములను కొనుగోలు చేయవలసిరావచ్చు, దేవాలయపు వస్త్రములను అద్దెకు తీసుకొనవలసిరావచ్చు మరియు బస మరియు ప్రయాణము కొరకు చెల్లించవలసిరావచ్చు. (అనేక దేవాల-యములలో అద్దె వస్త్రములు లభ్యము కావని వివరించుము. తమ స్వంత దేవాలయపు వస్త్రములను కొనుగోలు చేయుటకు సభ్యులందరిని ప్రధాన అధ్యక్షత్వము ప్రోత్సహించును.)

4. సరియైన దుస్తులు ధరించుట. మీరు ఆదివారపు సమావేశములకు హాజరయినప్పుడు ధరించినట్లు దుస్తులు ధరించుటకు ప్రణాళిక చేసుకొనుము. స్త్రీలు దేవాలయమునకు ప్యాంటులు ధరించరాదు.

5. సహాయకులు. మొదటిసారి దేవాలయమునకు వెళ్ళుచున్న వారందరు తమ వెంట ఉండుటకు ఒక సహాయకుడిని కలిగియుండవచ్చు. వీరు ఇంతకు ముందే దేవాలయమునకు వెళ్ళి వచ్చిన అదే జాతి బంధువు లేక స్నేహితుడు కావచ్చు లేక దేవాలయపు పనివారిలో ఒకరు సహాయపడవచ్చు. దేవాలయము లోని పనివారు అన్ని వేళలలో స్నేహపూర్వకమైన ఉపదేశములను ఇచ్చెదరు.

"మీరు మరియు నేను మహోన్నత రాజ్యములో ఉన్నత స్థానమును సంపాదించుటలో విఫలముకాకుండునట్లు.....ఒక వివేకము గల పరలోకపు తండ్రిచే దేవాలయపు ఆచారములు ఉద్దేశించబడినవి" (అధ్యక్షులు హేరోల్డ్ బి. లీ).

6. ముద్రణ కార్యము. వ్యాధిగ్రస్థులైన మీ బంధువుల కొరకు ముద్రణ కార్యమును జరిగించవలెనని మీరు ప్రణాళిక చేసిన యెడల, మీరు పూర్తి చేసియున్న కుటుంబ సమూహపు గ్రంథములను మీతో పాటు దేవాలయమునకు తీసుకువెళ్ళవలెను. మీరు మరియు మీ భర్త లేక భార్య ముద్రించబడవలసిన యెడల లేక పిల్లలు మీతో పాటు ముద్రింపబడునట్లు మీరు చేయబోవుచున్న యెడల, మీరు తప్పక మీ స్వంత కుటుంబ సమూహపు గ్రంథమును కలిగియుండవలెను. మీరు వివాహము చేసుకోబోవుచున్న యెడల, మీరు అన్ని ప్రాంతీయ నాగరిక చట్టములకు ఒప్పుకోవలెను మరియు మీతో పాటు చెలామణి గల ప్రభుత్వపు వివాహ అనుమతి పత్రమును తీసుకురావలెను. జీవించియున్న మరియు మరణించిన వారి కొరకు దేవాలయపు విధులను ఏ విధముగా నిర్వర్తించవలెను అనుదాని గురించి ఇంకా ఎక్కువ వివర మైన సమాచారము కొరకు Member's Guide to Temple and Family History Work (34697) ను శ్రద్ధగా చదువుము. మీరు దర్శించుటకు ప్రణాళిక చేసుకున్న దేవాలయము వద్ద దేవాలయపు గ్రంథకర్తను కూడా మీరు సంప్రదించవచ్చు.
7. పిల్లల కొరకు శ్రద్ధ వహించుట. ముద్రణ ఆచారకర్మలో పాల్గొనుటకు పిల్లలు దేవాలయమునకు వచ్చు చున్నట్లయిన, ముద్రణ గదిలో వారు మిమ్ములను చేరుకొను సమయము వరకు దేవాలయపు చిన్న పిల్లల కేంద్రములో వారు శ్రద్ధ వహించబడెదరు. ఆచారకర్మకై పిల్లల కొరకు తెల్లని వస్త్రములు ఏర్పాటు చేయబడును. ముద్రణ ఆచారకర్మ పూర్తయిన తరువాత, మీ కొరకు వేచి యుండుటకు వారు కేంద్రమునకు తిరిగి వెళ్ళెదరు. ముద్రణలో పాల్గొనని పిల్లలకు దేవాలయము వద్ద ఎటువంటి శ్రద్ధ వహించబడదు.
8. దేవాలయపు వస్త్రములు. మీరు దేవాలయములోనికి ప్రవేశించక ముందు ఒకటి లేక రెండు జతల దేవాలయపు వస్త్రములను మీరు కొనుగోలు చేయవలసియుండవచ్చు. మీరు దేవాలయమునకు వెళ్ళుటకు ముందు వాటిని ధరించవద్దు. మీ ఎండోమెంటును పొందిన తరువాత మరియు మీకు తగిన కొలత మరియు నచ్చిన బట్టను మీరు గుర్తించిరని సంతృప్తి చెందినప్పుడు, అదనముగా మీరు వస్త్రములను కొనుగోలు చేయవచ్చు. మిగిలినవి కొనే ముందు, అవి సౌకర్యముగా సరిపోతాయో లేదో చూచుటకు కొద్దిమంది జనులు మొదట కొన్నవస్త్రములను ఉతకదలచెదరు. దేవాలయపు వస్త్రములు సంఘముచే తయారు చేయబడినవి మరియు సంఘ పంపక సేవల ద్వారా కొనుగోలు చేయబడును.
9. దేవాలయపు వస్త్రధారణ. తమ స్వంత దేవాలయపు వస్త్రములను కొని మరియు ఉపయోగించుటకు సభ్యులను ప్రధాన అధ్యక్షత్వము ప్రోత్సహించెను. కొన్ని దేవాలయములలో తక్కువ ధరకు దేవాలయపు వస్త్రములను అద్దెకు తీసుకొనుట సాధ్యము, కానీ సభ్యులు తమ స్వంతముగా దేవాలయపు వస్త్రములను కలిగియుండి మరియు శ్రద్ధ తీసుకొనుట మంచిది. ఈ వస్త్రములు ఎక్కడ కొనుగోలు చేయవచ్చునను సమాచారమును బిషప్పు లేక శాఖాధ్యక్షుడు అందించగలరు.

   తమ దేవాలయపు వివాహము కొరకు సహోదరిలు తమ వివాహ వస్త్రములను ధరించవచ్చు, కానీ వస్త్రములు తెల్లగా నుండవలెను, పొడవు చేతులను కలిగియుండవలెను, ఆకారము మరియు బట్ట నిరాడంబరముగా నుండవలెను, వెనుకవైపు నేలను ఈడ్చరాదు మరియు అదనపు అలంకారములను కలిగియుండరాదు.

## ముగింపు

దేవాలయపు కార్యము యొక్క పరిశుద్ధత గురించి మీ సాక్ష్యమునిమ్ము. తరగతి సభ్యులు దేవాలయము నందు ప్రవేశించుటకు సిద్ధపడుటను చూచుట యందు మీ సంతోషమును వ్యక్తపరచుము.

ముగింపు ప్రార్థన చేయుటకు ఒకరిని ఆహ్వానించుము.

సాధ్యమైన చోట, ఈ పాఠము ననుసరించి తరగతిలో పాల్గొనిన వారు మరియు ఉపదేశకులు కలిసి దేవాలయమునకు హాజరు కావలెను.

# 7 దేవాలయమునకు హాజరగుట యొక్క ఆశీర్వాదములను ఆనందించుటను కొనసాగించుట

"ఏలయనగా ఇదిగో, నేను ఈ గృహమును అంగీకరించితిని మరియు నా నామము ఇచ్చట ఉండును; మరియు ఈ గృహములో నా జనులకు కృప యందు నన్ను నేను ప్రత్యక్షపరచుకొందును" (సి మరియు ని 110: 7).

## ఉద్దేశము

దేవాలయమునకు తరగతి సభ్యుల యొక్క మొదటి సందర్శనముల గురించి విచారించుట మరియు వారి జీవితమంతా దేవాలయమును ఆనందించుటకు వారు సిద్ధపడుటకు సహాయపడుట.

## సిద్ధపాటు

1. ఈ పాఠమును పంచుకొను సమయముగా చేయుటకు సిద్ధముగా నుండుము. దేవాలయమునకు తమ మొదటి సందర్శనము గురించి చర్చించుటకు తరగతి సభ్యులలో ఎక్కువ మంది కోరెదరు.
2. సిద్ధాంతము మరియు నిబంధనలు 110:1–10 ను చదువుటకు మరియు దాని గురించిఅతని లేక ఆమె భావాలను పంచుకొనుటకు సిద్ధముగా నుండుటకు ఒక తరగతి సభ్యునికి అప్పగించుము.
3. పరిశుద్ధ దేవాలయము నందు ప్రవేశించుటకు సిద్ధపడుట, పేజీలు 23–24 లో సమర్పించబడిన ఎలీషా గురించి సమాచారమును సంక్షిప్తపరచుటకు ఒక తరగతి సభ్యునికి అప్పగించుము.
4. దేవాలయమునకు మొదటి సందర్శనమందు తలెత్తిన ప్రశ్నలకు సమాధానమిచ్చుటకు సిద్ధముగా నుండుము, కానీ దేవాలయమందే చర్చించుటకు ప్రత్యేకించి ఉంచబడవలసిన ప్రశ్నలు లేక సమాచారమును చర్చించవద్దు. అటువంటి ప్రశ్నలు తలెత్తినట్లయితే, దేవాలయమును మరొకసారి సందర్శించుటకు ప్రణాళిక చేయుటకు వ్యక్తులను ప్రోత్సహించుము.

## పాఠ్య సమర్పణ

ప్రారంభపు ప్రార్థన చేయుటకు ఒకరిని ఆహ్వానించుము.

వారికి ఏమైనా సందేహాలు ఉన్నాయేమోనని తరగతి సభ్యులను అడుగుము. మీ సామర్థ్యమునకు తగినట్లుగా మరియు ప్రభువు యొక్క ఆత్మచే నడిపించబడినట్లుగా అన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చుటకు తగినంత సమయమును తీసుకొనుము. దేవాలయపు కార్యమునుగురించి కొన్ని విషయాలు దేవాలయము వెలుపల చర్చించరాదని జ్ఞాపకముంచుకొనుము.

## దేవాలయపు పరిచర్య కొరకు ప్రేమను నిలుపుకొనుట

- మీరు దేవాలయములో ఉన్నప్పుడు మీరు ఏ విధముగా భావించిరి?

దేవాలయపు పరిచర్య, దేవాలయమునకు తరచు వెళ్ళువారి జీవితముల లోనికి నిరంతర ఆశీర్వాదములను తెచ్చునని వివరించుము. దేవాలయములో తమ అనుభవము జ్ఞాపకముండగానే, దాని గురించి తమ భావాలను తమ దినచర్య పుస్తకములో వ్రాయుటకు వారు కోరవచ్చునని తరగతి సభ్యులకు చెప్పుము. వారు తమ భావాలను వ్రాయదగినప్పటికీ, దేవాలయపు కార్యము గురించి దేవాలయము వెలుపల చర్చించకూడని కొన్ని వివరాల గురించి వారు వ్రాయరాదని వారికి జ్ఞాపకము చేయుము.

- మీ జీవితాంతము దేవాలయపు పరిచర్య కొరకు ప్రేమను నిలుపుకొనుటకు మీరు ఏమి చేయగలరు?

తరగతి సభ్యుల సూచనలను బోర్డుపై వ్రాయుము. క్రింది సూచనలను సమర్పించుటకు మీరుకోరవచ్చు:

1. దేవాలయపు అనుభవము గురించి ప్రతి రోజు ధ్యానించుము.

దేవాలయమును సందర్శించుటకు ఇతరుల కంటే కొద్దిమంది ఎక్కువ అవకాశములను కలిగియుందురని వివరించుము. కానీ ఒక్కసారి మనము దేవాలయమునకు వెళ్ళి మరియు అక్కడి ఆత్మను అనుభవించినప్పుడు, దేవాలయపు ఆచారకర్మల గురించి ధ్యానించుటకు మరియు మనము చేసిన నిబంధనల గురించి ఆలోచించుటకు ప్రతి రోజు మనము అవకాశమును తీసుకోవలెను. దీనిని చేయుట, ఇంకా ఎక్కువ నీతియుక్తముగా ఆలోచించుటకు మరియు నడుచుకొనుటకు ప్రతి రోజు మనలను ప్రోత్సహించును.

దేవాలయము గురించి ప్రతిది మనము జ్ఞాపకముంచుకోలేము, కానీ సందర్శించిన ప్రతిసారీ సాధ్యమైనంత వరకు జ్ఞాపకముంచుకొనుటకు మనము ప్రయత్నించవలెను. దేవాలయము గురించి లేఖనములను మరియు ప్రవక్తల యొక్క మాటలను కూడా మనము చదువవలెను.వీటిలో కొన్ని ఈ క్రమము నందు సమర్పించబడినవి.

పరిశుద్ధ దేవాలయము నందు ప్రవేశించుటకు సిద్ధపడుట లోని 10వ పేజీలో కనుగొనబడు క్రింది వ్యాఖ్యానమును సంక్షిప్తపరచుటకు ఒక తరగతి సభ్యుడిని మీరు కోరవచ్చు:

"మొదటి సందర్శనము లోనే దేవాలయపు ఆచారకర్మలు పూర్తిగా అర్థము కావు. అవి కొంత వరకే అర్థమగును. మరల మరల తిరిగి వెళ్ళుము. నేర్చుకొనుటకు తిరిగి వెళ్ళుము. మిమ్ములను తొందరపెట్టు విషయాలు లేక కలవరపెట్టు విషయాలు లేక అర్థము కాని విషయాలు మీకు తెలియును.

"దేవాలయములో ఎండోమెంటు సమావేశమునకు హాజరగుటకు లేక ముద్రణను చూచుటకుమీరు అవకాశమును కలిగియున్నప్పుడు, మీ ముందు చేయబడుచు మీరు చూచుచున్న దానియొక్క లోతైన అర్థమును ధ్యానించుము. మరియు మీ సందర్శనము తరువాతి రోజులలో ఈ విషయాలను మీ మనస్సు నందు ఉంచుకొనుము; ప్రశాంతముగా మరియు ప్రార్థనాపూర్వకముగా వాటిని పునర్విమర్శించుము మరియు మీ జ్ఞానము పెరిగినట్లు మీరు కనుగొనెదరు.

"దేవాలయపు అనుభవము యొక్క గొప్ప విలువలలో ఒకటి, ఈ భూమికి సంబంధించి దేవునియొక్క ఉద్దేశముల గురించి గొప్ప గ్రహింపును అది సమర్పించును. ఒక్కసారి మనము దేవాలయమునకు వెళ్ళి వచ్చిన తరువాత (మరియు మనము తిరిగి వెళ్ళి మరియు దానిని మరల వినవచ్చు) జీవితములోని సంఘటనలు దేవుని ప్రణాళికలో అమరును. అన్ని ప్రణాళికలకు మనము ఎక్కడ పొల్చబడితిమో మనము చూడగలము మరియు మనము ఎప్పుడు తప్పు దారిలో నడుచుచున్నామో మనము వెంటనే చూడగలము."

2. దేవాలయపు ఆరాధనంతటి యొక్క మూలకేంద్రము రక్షకుడు, యేసుక్రీస్తని జ్ఞాపకముంచుకొనుము.

దేవాలయములను నిర్మించుటకు గల ముఖ్య కారణము, "మనుష్య కుమారుడు తనను తాను తన జనులకు ప్రత్యక్షపరచుకొనుటకు ఒక స్థలమును కలిగియుండవలెను" (సి మరియు ని 109: 5) అని లేఖనములు బోధించును. దేవాలయము యొక్క చిహ్నములు మరియు ఆచారకర్మలు మన శ్రద్ధను రక్షకునిపై కేంద్రీకరించుటకు సహాయపడును.

కర్ట్‌లాండ్ దేవాలయములో రక్షకుడు తనను తాను ప్రత్యక్షపరచుకొనెనని వివరించుము. దేవాలయమును ఆయన గృహముగా అంగీకరించుటకు ఆయన జోసఫ్ స్మిత్‌కు మరియు ఓలివర్ కౌడరీకు అగుపించిరి. ఈ సందర్భనము సిద్ధాంతము మరియు నిబంధనలు 110: 1–10 లో నమోదు చేయబడెను. అప్పగించబడిన తరగతి సభ్యుడిని గ్రంథములోని ఈ భాగమును చదివి మరియు వ్యాఖ్యానించమని అడుగుము.

• దేవాలయములను నిర్మించి మరియు హాజరగు వారికి రక్షకుడు ఏ ఆశీర్వాదములను వాగ్దానము చేయును?

## దేవాలయములో కుటుంబములు నిత్యత్వము కొరకు కలిపి ముద్రించబడును

మలాకీ 4: 5–6 చదువమని తరగతి సభ్యులను అడుగుము.

పరిశుద్ధ దేవాలయము నందు ప్రవేశించుటకు సిద్ధపడుట, పేజీలు 23–24 లో కనుగొనబడుఎ లీషా గురించి సమాచారమును సంక్షిప్తపరచుటకు ఒక తరగతి సభ్యునికి అప్పగించుము.

ఎలీషా తిరిగి వచ్చెను మరియు దేవాలయములలో నిత్యత్వము కొరకు కలిపి ముద్రింపబడుటకు కుటుంబములను అనుమతించు యాజకత్వపు తాళపుచెవులను పునరుద్ధరించెనని వివరించుము.

తరగతి సభ్యులు సిద్ధాంతము మరియు నిబంధనలు 110: 13 –16 పునర్విమర్శనము చేసేలా చేయుము. తరువాత పరిశుద్ధ దేవాలయము నందు ప్రవేశించుటకు సిద్ధపడుట లోని 28వ పేజీలో కనుగొనబడు క్రింది వ్యాఖ్యానమును చదువమని ఒక తరగతి సభ్యుడిని అడుగుము.

“ఏప్రిల్ 3, 1836 నుండి పిల్లల యొక్క హృదయములు వారి తండ్రుల వైపు తిరుగుట ప్రారంభమాయెను. అప్పటి నుండి విధులు అశాశ్వతముగా లేకుండెను, కానీ శాశ్వతముగా నుండెను. ముద్రణ శక్తి మనతో నుండెను. విలువలో దాని కంటే ఏ అధికారము గొప్పది కాదు. ఆ శక్తి జీవించియున్న మరియు మరణించిన వారిరువురి కొరకు సరియైన అధికారముతో నిర్వహించబడిన విధులన్నిటికి అర్థమును మరియు నిత్య శాశ్వతత్వము ఇచ్చును.

మత్తయి 16: 19 లో నమోదు చేయబడినట్లు ఆయన తన అపొస్తులుడు పేతురుతో మాట్లాడినప్పుడు ముద్రణ శక్తి గురించి రక్షకుడు వివరించెను. తరగతి సభ్యులు ఈ వాక్యమును చదివేలా చేయుము.

అవే తాళపు చెవులు నేడు సంఘము యొక్క ప్రవక్త మరియు అధ్యక్షుని ద్వారా పట్టుకొనబడినవని వివరించుము. “ఆ పరిశుద్ధ ముద్రణ శక్తి ప్రస్తుతము సంఘముతో నున్నది. ఈ అధికారము యొక్క అర్థము ఎరిగిన వారిచే మరేదియు దానికంటే పరిశుద్ధమైన ఆలోచనగా గౌరవించబడదు. దానికంటే జాగ్రత్తగా మరేదియు అప్పగించబడదు. ఏ సమయమందైనను భూమిపై ఈ ముద్రణ శక్తిని కలిగియుండు వారు కొద్దిమంది పురుషులే ఉందురు—ప్రతి దేవాలయములో ముద్రణ శక్తి ఇవ్వబడిన సహోదరులుందురు. ప్రవక్త, దీర్ఘదర్శి మరియు బయల్పాటుదారుడు మరియు యేసు క్రీస్తు యొక్క కడవరి దిన పరిశుద్ధుల సంఘము యొక్క అధ్యక్షుని నుండి లేక దానిని ఇతరులకు ఇవ్వమని ఆయన అప్పగించిన వారి నుండి తప్ప ఏ ఒక్కరు దానిని పొందలేరు” (పరిశుద్ధ దేవాలయము నందు ప్రవేశించుటకు సిద్ధపడుట, 24, 26).

ముద్రణ విధులు భర్త మరియు భార్యలను ఒకరితో ఒకరిని ముద్రించుట మరియు తల్లిదండ్రులతో పిల్లలను ముద్రించుటను కలిపి యుండునని వివరించుము. తల్లిదండ్రులు దేవాలయములో ముద్రింపబడినప్పుడు, వారికి జన్మించిన పిల్లలు తమ తల్లిదండ్రుల ముద్రణ యొక్క నిబంధనలో జన్మించినట్లు మరియు తమ తల్లిదండ్రులతో ముద్రింపబడవలసిన అవసరము లేదు.

• దేవాలయములో కలిపి ముద్రింపబడుట ఒక కుటుంబము యొక్క అనుదిన ఆలోచనలను మరియు పనులను ఏ విధముగా ప్రభావితము చేయగలదని మీరు అనుకొనుచున్నారు?

• వారు దేవాలయము నందు ముద్రింపబడినందువలన ఒక కుటుంబమునకు ఏ ఆశీర్వాదములు వచ్చునని మీరనుకొనుచున్నారు?

అధ్యక్షులు గార్డన్ బి. హింక్లి చెప్పెను: “ఒక స్త్రీని నిజముగా ప్రేమించిన పురుషుడు లేక ఒక పురుషుడిని నిజముగా ప్రేమించిన స్త్రీ, తమ అనుబంధము మరణము తరువాత కూడా కొనసాగవలెనని ప్రార్థించే వారు ఎక్కడా లేరా? తమకు ప్రియమైన వారు రాబోవు ప్రపంచములో మరల తమ వారగుదురను అభయము కొరకు తపించే

"మన దేవాలయములలో నిర్వహించబడు, ఒకడు మరొకనికి బదులుగా చేసెడు ఈ కార్యము యజమాని యొక్క జీవితమును వర్ణించు నిస్వార్థ భక్తి మరియు త్యాగము యొక్క అదే ఆత్మ యందు తప్పక ముందుకు తీసుకుపోబడవలెను" (అధ్యక్షులు థామస్ ఎస్. మాన్సన్).

తల్లిదండ్రుల ద్వారా పాతిపెట్టబడిన బిడ్డలు ఎన్నడూ లేరా? జీవితము యొక్క అత్యంత అమూల్యమైన స్వభావము, కుటుంబ సంబంధాలలో తన యొక్క అత్యంత అర్థవంతమైన రీతిని కనుగొను ప్రేమను పరలోకము యొక్క దేవుడు తన కుమారులు మరియు కుమార్తెలకు దయ చేయుననుట యందు నిత్య జీవితమందు విశ్వసించు వారెవరైనా సందేహించుదురా? లేదు, కుటుంబ సంబంధము మరణముత రువాత కొనసాగవలెననునది తార్కికమైన ఆలోచనకు అవసరము. మనుష్యుని హృదయము దీని కొరకు తపించును మరియు అది సంభవించులాగున పరలోకము యొక్క దేవుడు ఒక మార్గమును బయలుపరచెను. ప్రభువు యొక్క గృహము యొక్క పరిశుద్ధ విధులు దీనిని సాధ్యము చేయును" ("Why These Temples?" Temples of The Church of Jesus Christ of Latter-day Saints [1988], 4).

## మరణించిన వారికి పరిచర్య చేయుటకు దేవాలయములు మనకు అవకాశములనిచ్చును

తరగతి సభ్యులు ఓబద్యా 1: 21 చదివేలా చేయుము.

సంఘము యొక్క సభ్యులు సీయోను కొండమీద రక్షకుల వలె ఏ విధముగా కాగలరని ప్రవక్త జోసఫ్ స్మిత్ వివరించెను:

"కానీ (పరిశుద్ధులు) సీయోను కొండమీద రక్షకుల వలె ఏ విధముగా కాగలరు? తమ దేవాలయములను నిర్మించుట, తమ బాప్తీస్మపు తొట్టెలను నిలబెట్టుట, మరియు ముందుకు వెళ్ళి అన్ని విధులు, బాప్తీస్మములు, నిర్ధారణలు, ప్రక్షాళనములు, అభిషేకములు, నియామకములు మరియు మరణించిన తమ పూర్వీకులందరి తరపున తమ తలలపై ముద్రించు శక్తులను పొందుట మరియు వారు మొదటి పునరుత్థానము నందు ముందుకు వచ్చి మరియు తమతోపాటు మహిమ యొక్క సింహాసనములపై ఉన్నత స్థానమును పొందులాగున వారిని విమోచించుట ద్వారా; మరియు ఎలీషా యొక్క మిషనును పూర్తిచేయునది, తండ్రుల యొక్క హృదయములను పిల్లలతో మరియు పిల్లల యొక్క హృదయములను తండ్రులతో కలిపియుంచు బంధము ఇక్కడున్నది" (History of the Church, 6:184).

ఆయన రక్షణ యొక్క ప్రణాళికలో భాగముగా, సువార్త యొక్క రక్షించు విధులను పొందకుండా మరణించిన వారి కొరకు ఆ విధులను పొందుటకు మన పరలోకపు తండ్రి ఒక మార్గమును సిద్ధపరచెనని వివరించుము. ఆత్మలోకము లోని జనులు సువార్తను వినుటకు అవకాశమును కలిగియున్నారు. వారు దీనిని అక్కడ అంగీకరించవచ్చు, కానీ వారు తమ కొరకు తాము సువార్త యొక్క విధులను పొందలేరు. పరిశుద్ధ దేవాలయములలో వారి కొరకు ఈ విధులను నిర్వర్తించమని ప్రభువు మనలను ఆజ్ఞాపించిరి. మన స్వంత పూర్వీకుల తరపున మనము విధులను పొందగలుగునట్లు కుటుంబ చరిత్ర పనిని చేయుటకు మనము ప్రత్యేక ప్రయత్నములు చేయవలెను.

మరణించిన వారి కొరకు దేవాలయములలో నిర్వర్తించబడు విధులు బాప్తీస్మములు, నిర్ధారణలు, యాజకత్వమునకు నియామకములు, ఎండోమెంటులు మరియు భర్తకు భార్య మరియు తల్లిదండ్రులకు పిల్లల యొక్క ముద్రణలను కలిగియుండును.

వారి కొరకు విధులను నిర్వర్తించుట ద్వారా మరణించిన వారికి మనము పరిచర్య చేయ గలుగునటుల మన పరిస్థితులు అనుమతించినంత తరచుగా మనము దేవాలయమునకు వెళ్ళవలెను. మనము పరిచర్య చేయు వారి జీవితములను మనము దీవించెదము మరియు మన స్వంత జీవితములను కూడా దీవించెదము. కుటుంబ చరిత్ర పనిని ఏ విధముగా చేయవలెను మరియు మన పూర్వీకుల కొరకు విధులను ఏ విధముగా నిర్వర్తించవలెను అనుదాని గురించిన సమాచారము *A Member's Guide to Temple and Family History Work* (34697) లో ఇవ్వబడినది.

అధ్యక్షులు థామస్ ఎస్. మాన్సన్ చెప్పెను:

"దేవాలయపు ఎండోమెంటు మరియు ముద్రణ విధుల కొరకు అభినందన, మన కుటుంబ సభ్యులను దగ్గరకు చేర్చును మరియు మరణించిన మన ప్రియమైన వారికి ఈ ఆశీర్వాదములు లభ్యమగునట్లు చేయుటకు ప్రతి కుటుంబ సభ్యుడు కోరికను పొందుదురు.....

"మన దేవాలయములలో నిర్వహించబడు, ఒకడు మరొకనికి బదులుగా చేసెడు ఈ కార్యము యజమాని యొక్క జీవితమును వర్ణించు నిస్వార్థ భక్తి మరియు త్యాగము యొక్క అదే ఆత్మ యందు తప్పక ముందుకు

తీసుకుపోబడవలెను. మనము ఆయనను జ్ఞాపకముంచుకొని నప్పుడు, ఈ ముఖ్యమైన కార్యమందు మన వంతు చేయుట మనకు తేలికగును. ఈ పరిశుద్ధగృహములలో ఒకదానిపై మనము రెప్ప వేయక చూచిన ప్రతిసారీ, మన కొరకే కాకుండా మన మరణించిన వారి కొరకు లోపల కనుగొనబడు నిత్య అవకాశముల గురించి మనము జ్ఞాపకము చేయబడుదుము గాక" (Pathways to Perfection [1973], 206–7).

### ముగింపు

దేవాలయమునకు హాజరగుట, ఇతరులకు పరిచర్య చేయుటకు మరియు అధిక ఆత్మీయ జ్ఞానమును సంపాదించుటను కొనసాగించుటకు మనలను అనుమతించునని చెప్పుము. క్రింది వ్యాఖ్యానమును పంచుము:

"దేవాలయపు కార్యము మరియు దానికి సహకరించు వంశ చరిత్ర పరిశోధన కంటే ఈ సంఘమునకు ఎక్కువ రక్షణ కార్యము మరేదియు లేదు. ఇంతకంటే ఎక్కువ ఆత్మీయముగా సంస్కరించు కార్యమేదియు లేదు. మనము చేయు మరే పనియు మనకు ఎక్కువ శక్తి నివ్వదు. మరే పనికి నీతియుక్తత యొక్క ఉన్నత ప్రమాణము అవసరము లేదు.....

"దేవాలయపు విధుల కార్యమునకు సంబంధిన బయల్పాటును మనము అంగీకరించిన యెడల, క్షమాపణ లేక సందేహము లేకుండా మనము మన నిబంధనలలోని ప్రవేశించిన యెడల, ప్రభువు మనలను రక్షించును. జీవితపు సవాళ్ళకు తగినంత ప్రేరేపణను మనము పొందెదము....

"కావున దేవాలయమునకు రమ్ము — రమ్ము మరియు మీ ఆశీర్వాదములను హక్కుగా పొందుము. ఇది ఒక పరిశుద్ధ కార్యము" (పరిశుద్ధ దేవాలయము నందు ప్రవేశించుటకు సిద్ధపడుట, 37).

సాక్ష్యములను పంచుట ద్వారా పాఠమును ముగించుము. ప్రభువు యొక్క ఆత్మచే వారు బోధించబడగలుగునట్లు దేవాలయమునకు తరచు వెళ్ళమని తరగతి సభ్యులను ప్రోత్సహించుము.

Mountain of the Lord (53300) వీడియో సమర్పణను తరగతి సభ్యులు సంఘ పంపక కేంద్రముల నుండి పొంది మరియు ఇంటి వద్ద చూడవచ్చునని మీరు చెప్పాలనుకోవచ్చు. 73 నిముషాల ఈ సమర్పణ సాల్ట్ లేక్ దేవాలయము యొక్క నిర్మాణపు కథను చెప్పును.

ముగింపు ప్రార్థన చేయుటకు ఒకరిని ఆహ్వానించుము.

THE CHURCH OF
JESUS CHRIST
OF LATTER-DAY SAINTS

TELUGU
4 02368 54421 7
36854 421